# సిద్దిపేట సంగారెడ్డి మెదక్

శనివారం 23 ఆగస్టు 2025

పేజీలు : 10




## నానో యూరియాతో రైతులకు మేలు



# ఆరు నెలల్లో బుదేరా సాంఘిక సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాలను తెలంగాణకే రోల్ మోడల్ గా మారుస్తా



మంత్రి దామోదర్ రాజనర్సింహ మునిపల్లి మండలంలో రూ.70 కోట్ల అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన

నియోజకవర్గంలో విద్యా, వైద్య, రవాణా సౌకర్యాల మెరుగు కు ప్రత్యేక శ్రద్ధ

సింగూరును టూరిస్ట్ హబ్ గా మారుస్తా

కలెక్టర్ పి.ప్రావీణ్య తో కలిసి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి



# శాంతియుత వాతావరణంలో గణేష్ ఉత్సవాలు నిర్వహించాలి

వాతావరణ కాలుష్య నివారణకు పర్యావరణహిత విగ్రహాలనే ప్రతిష్టించాలి

ల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య

డీజే సౌండ్లకు నిషేధం భక్తి గీతాలు, భజనలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొల్పాలి

జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్

గణేష్ ఉత్సవాలను ప్రశాంతవాతావరణంలో, మతసామరస్యానికి ప్రతీకగా నిర్వహించుకోవాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ల ఆధ్వర్యంలో జిల్లా అధికారులు, పోలీస్ శాఖ అధికారుల తో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... గణేష్ ఉత్సవాలు సహృద్భావ వాతావరణంలో జరగాలని, ప్రతి ఒక్కరు సంయమనం పాటించి జిల్లా ప్రతిష్ట పెంచేలా వేడుకలు జరుపుకోవాలని పిలుపునిచ్చారు.గణేష్ మండపాల ఏర్పాటులో జాగ్రత్తలు తీసుకోవాలని, వర్షాల కారణంగా విద్యుదాఘాతం బారిన పడకుండా అన్ని భద్రతా చర్యలు తీసుకోవాలని సూచించారు. మండపాలకు విద్యుత్ కనెక్షన్లు తప్పనిసరిగా ట్రాన్స్‌కో సిబ్బందిచే పొందాలని, షార్ట్ సర్క్యూట్‌లను నివారించే పరికరాలు అమర్చుకోవాలని తెలిపారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా, ప్రజలకు అసౌకర్యం లేకుండా మండపాలను ఏర్పాటు చేయాలని నిర్వాహకులకు సూచించారు.



# నానో యూరియా తో రైతులకు మేలు

ఇది మొక్కలకు పోషకాలను సమర్థవంతంగా అందించి, పంట దిగుబడిని పెంచుతుంది.
ద్రవ రూపంలో ఉండటం వల్ల నిల్వ చేయడం, రవాణా చేయడం సులభం.
సాధారణ యూరియా, నానో యూరియాకి చాలా మార్పులు ఉన్నాయని
ఇది 4 నానోస్కేల్ నైట్రోజన్ కణాలను కలిగి ఉంటుంది.
జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.



**తూప్రాన్ ప్రజాజ్యోతి ఆగస్టు 22** తూప్రాన్ పరిధిలోని వెంకటరత్నాపూర్ గ్రామంలో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 2025 నూతన పనుల ప్రారంభోత్సవాల కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పాల్గొన్నారు. ఇందులో భాగంగా కలెక్టర్ మాట్లాడుతూ నానో యూరియా వాడకం వలన అద్భుత ప్రయోజనాలు ఉన్నాయని, నానో యూరియా గూర్చి వివరిస్తూ కలెక్టర్ స్వయంగా వరి పొలానికి నానో యూరియా పిచికారి చేస్తూ రైతులకు అవగాహన కల్పించారు. నానో తో పర్యవరణ పరిరక్షణతో పాటు పోషక విలువల సామర్థ్యం ఎక్కువ ఉంటుందని, నేలకు, పంట కు మేలు జరుగు తుందన్నారు.పంటలకు రసాయన ఎరువులు వేస్తేనే దిగుబడులు వస్తాయన్న ఆలోచనలో రైతులు ఉన్నారని, పంట ఆరోగ్యం, నాణ్యమైన ఉత్పత్తికి పచ్చిరొట్ట, సేంద్రియ, జీవన ఎరువులు ఎలా ఉపయోగపడతాయో నానో యూరియా కుడా అంతేనని, అధికారులు రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ శ్రీనివాస్, జెడ్పి సీఈఓ ఎల్లయ్య, జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్, ఎంపీడీవో సతీష్, మాజీ సర్పంచ్ వెంకటరామిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు రెడ్డి, ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో పండగ నిర్వహించుకోవాలి



**ఋ ఎస్సై రంజిత్ రెడ్డి కౌడిపల్లి ప్రజా జ్యోతి ఆగస్టు22** మండల కేంద్రంలో స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో శుక్రవారం మండలంలోని వివిధ గ్రామాల యువజన సంఘాలకు వినాయక మండప నిర్వాహకులకు పీస్ కమిటీ సమావేశం నిర్వహించిన ఎస్ఐ రంజిత్ రెడ్డి ఈ సందర్భంగా ఎస్ఐ రంజిత్ రెడ్డి మాట్లాడుతూ... ప్రజలు ప్రశాంత వాతావరణంలో వినాయక చవితి నిర్వహించుకోవాలి అన్నారు.. వినాయక మండప ఏర్పాటుకు ఆన్లైన్లో అనుమతి తప్పనిసరి తీసుకోవాలన్నారు. ఆన్లైన్ దరఖాస్తు వినాయక చవితి మూడు రోజుల ముందు స్థానిక స్టేషన్లో అందించాలన్నారు డీజే కు హనుమతు లేదన్నారు . వీలైనంత మేరకు మట్టి విగ్రహాలు , చిన్న విగ్రహాలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. యువత వినాయక చవితి పేరా దుబారా ఖర్చు చేయకుండా ఖర్చు ఆదా చేసి తమ గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సీసీ కెమెరాలతో ఎంతో ఉపయోగముంటుంది అన్నారు. మండపాల వద్ద విద్యుత్ అనుమతి పొందాలన్నారు. ప్రజల నుండి ఫిర్యాదు వస్తే సంబంధిత నిర్వాహకులపై కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఆన్లైన్లో నమోదు చేసిన నిమజ్జనం తేదీన నిమజ్జనం కచ్చితంగా చేయాలన్నారు. ఎక్కువ మండపాలు ఉన్నచోట సీరియల్ పాటించాలన్నారు. పోలీసులకు ముందస్తు సమాచారం అందిస్తే నిమజ్జనం రోజున బందోబస్తు కల్పిస్తామన్నారు. నిబంధన లను అతిక్రమిస్తే చర్యలు తప్పవన్నారు. యువత మద్యానికి దూరంగా ఉండి ప్రశాంతంగా పండగ వాతావరణం లో వినాయక చవితి వేడుకలను నిర్వహించుకోవాలని సూచించారు .ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది వివిధ గ్రామాల యువకులు మండప నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు

# మున్సిపాలిటీల సమగ్రాభివృద్ధే ధ్యేయం

అన్ని వార్డులలో పౌర సౌకర్యాలు పెంపొందించి మోడల్ మున్సిపాలిటీగా రూపొందించాలి
ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు



**మెదక్ (ప్రజాజ్యోతి) ఆగస్టు 22 :** మున్సిపాలిటీలో అభివృద్ధి ధ్యేయంగా కృషి చేస్తున్నట్లు మెదక్ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు స్పష్టం చేశారు. శుక్రవారం మెదక్ మున్సిపాలి టీ పరిధిలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, మెదక్ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, ఇతర ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులతో కలిసి ఎమ్మెల్యే విస్తృతంగా పర్యటించారు. వార్డులు వారీగా చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలను సంబంధిత అధికారులు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ ప్రభుత్వం ముందుకు పోతుందన్నారు. మున్సిపాలి టీలో వార్డుల వారిగా ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ సమస్యలను తెలుసుకోవడం జరిగిందని అన్నారు.అన్ని వార్డులలో పౌర సౌకర్యాలను పెంపొందించడం ద్వారా మోడల్ మున్సిపాలిటీగా మార్చాలని రాష్ట్ర ప్రభుత్వం ఆసక్తిగా ఉందని ఆ దిశగా ముందుకుపోతున్నామన్నారు.అన్ని వార్డులలో డ్రైనేజీ, సిసి రోడ్లు, తాగునీటి సౌకర్యాలు ఉండేలా చూడాలని ఎమ్మెల్యే మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, మాజీ కౌన్సిలర్ దొంతి లక్ష్మి ముత్యం గౌడ్, లక్ష్మి నారాయణ గౌడ్ ఇతర ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## క్షతగాత్రులను పరామర్శించిన డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్,

మండల పార్టీ అధ్యక్షులు, బి ఆర్ ఎస్ నాయకులు



**జహీరాబాద్, ఆగస్టు 22(ప్రజా జ్యోతి న్యూస్ )** ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలతో పట్టణం లోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జహీరాబాద్ మండల సోషల్ మీడియా అధ్యక్షులు విజయ్ రాథోడ్ ని, మరియు నిన్న రాత్రి వేరే ఘటనలో ఈదుల పల్లి గ్రామానికి చెందిన కృపాకర్ కాలికి గాయం కాగా క్షతగాత్రులను పరామర్శించి డాక్టర్ లతో మాట్లాడి మెరుగైన చికిత్స అందించాలని కోరారు. త్వరగా కోలుకుంటా రని కుటుంబ సభ్యులకు మనో ధైర్యం కలిపించారు. చైర్మన్ తో పాటుగా జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, ఝరాసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం, పాక్స్ చైర్మన్ మచేందర్, బి సి సెల్ అధ్యక్షులు అమిత్ కుమార్, మాజి సర్పంచ్ లు చిన్న రెడ్డి, ప్రభు పటేల్, తదితరులు ఉన్నారు..

## ముందస్తు అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

పి.రాములు నేత



**జహీరాబాద్, ఆగస్టు 22(ప్రజా జ్యోతి న్యూస్ )** జాగో తెలంగాణ రాష్ట్ర వ్యవస్థాపకులు యావత్తు తెలంగాణ సమాజం రోడ్లపైకి రాక ముందు కల్తీ నకిలీ వ్యాపారాలను పరిశ్రమల కాలుష్యాన్ని కార్మికులపై మోసాలను ప్రభు త్వాలు అధికార యంత్రాంగంతో పూర్తిగా అరికట్టాలి. తెలంగాణ రాష్ట్రంలో ఉత్తర భారతదేశం నుండి వచ్చిన వర్తకులు పరిశ్రమల పెట్టుబడిదారులు తెలంగాణ ప్రాంతంలో నాణ్యతలేని తినుబండరాలను నకిలీ వస్తువులను విక్రయిస్తూ తెలంగాణ ప్రజలను పూర్తిగా మోసానికి గురి చేస్తున్నారు. వీరి బారిన పడి అనేక మంది ప్రజలు తమ ఆరోగ్యాలు కాకుండా ఆర్థికంగా నష్ట పోతున్నారు. ఈ ప్రాంతంలో పెట్టుబడి దారులుగా వచ్చిన పారిశ్రామికవేత్తలు పారిశ్రామాలు నెలకొల్పి కార్మిక చట్టాలను పూర్తిగా తుంగలో తొక్కి తెలంగాణ ప్రాంతం లోని నవయువ కార్మికులతో వెట్టిచాకిరి చేయించుకొని వారికి సరిపడా వేతనాలు ఇవ్వకుండా సరైన సౌకర్యాలు కల్పించకుండా వారి ఆరోగ్యాలను సమయాన్ని ఆర్థిక పరిస్థితులను నిలువున దోచుకుంటున్నారు కర్మ గారాల యజమాన్యాలు మన గడ్డమీద టికానపెట్టి మన ప్రాంతంను కాలుష్యంతో నింపి వేస్తున్నారు వీరి బారిన పడి ప్రజలు అనేక సందర్భాల్లో అనారోగ్యం పాలవు తున్నారు ఈ విషయాలపై జాగో తెలంగాణ రాష్ట్ర వ్యవస్థాపకులు పి.రాములు నేత తేదీ 22 -8 -2025 నాడు జహీరాబాద్ బందుకు పిలుపునివ్వగా జహీరాబాద్ పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి జహీరాబాద్ పోలీస్ స్టేషన్ కు తీసుకువెళ్లారు. బందు పిలుపును అడ్డుకున్నారు.కార్యక్రమంలో జాగో తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహమ్మద్ ఇమ్రాన్ మాదినం, శివప్రసాద్, ప్యార్ల దశరథ్, జహీరాబాద్ కిరాణా వర్తక సంఘం అధ్యక్షులు సంతోష్ ను ముందస్తుగా అరెస్టు చేసి సొంత పూచికతపై వదిలిపెట్టారు.

# అంబేద్కర్ గారి చిత్రపటాని అవమానపరిచిన మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ పైన చర్య తీసుకోవాలి

కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కొటారి నర్సింహులు

**నారాయణఖేడ్. 22. ఆగస్టు** ట ప్రజా జ్యోతి ఊ సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గం లో గల మారుమూల కర్ణాటక సరిహద్దు మండలం నాగల్ గిద్ద మండలం లో ఉన్న మెర్గి మోడల్ స్కూల్ లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి చిత్రపటాని స్థానిక ప్రిన్సిపాల్ ఛాంబర్ లో ఉన్న చిత్రపటాన్ని స్టోర్ రూమ్ లో పడి వేసి ఆమనపరిచిందని ఇది సరైన పద్ధతి కాదని వెంటనే స్కూల్ ప్రిన్సిపాల్ పైన చట్టపరమైన చర్య తీసుకోవాలని. కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కొటారి నర్సింలు డివైఎఫ్ఐ డివిజన్ అధ్యక్షులు యం, మైపాల్ డిమాండ్ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ప్రిన్సిపల్ ఛాంబర్ లో తన వెనకాల చిత్రపటాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని కొత్తగా వచ్చిన ప్రిన్సిపాల్ సువర్ణ అగ్రవర్ణ దృహంకారంతో వచ్చిన నుండి మా పైన ఆఫీసర్లు ఈ చిత్రపటాన్ని తీసేయమంటున్నారంటూ అవమానపరుస్తూ అక్కడున్న దళిత వర్గానికి చెందిన అధ్యాపకులతోని తీసేయమని ఒత్తిడి చేయడం జరిగింది. వాళ్ళు తీసి తీసేయకపోవడం వలన ఆమెను తీసి స్టోర్ రూమ్ లో చిత్రపటాన్ని క్రింద పడేయడం జరిగింది. సరైన పద్ధతి కాదు వారు జాబ్



చేస్తున్నారంటే బాబాసాహెబ్ పెట్టిన పుణ్యం వలనే జాబ్ చేస్తున్నారు వెంటనే అంబేద్కర్ చిత్రపటం ఏర్పాటు చేసి క్షమాపణ చెప్పాలని. చిత్రపటాని తీసేయమని పైన అధికారి ఎవరు చెప్పారో వారి పేరును బహిరంగ చెప్పాలని డిమాండ్ చేశారు. పై అధికారులు స్పందించి ప్రిన్సిపల్ పైన చట్టపైన చర్య తీసుకోవాలని లేని యెడల అన్ని సామాజిక సంఘాలతో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని చలో మెర్గి మోడల్ స్కూల్ కార్యక్రమాన్ని పెడతామని హెచ్చరించారు

# నానో యూరియా గూర్చి రైతులకు అవగాహన

**కౌడిపల్లి ప్రజా జ్యోతి ఆగస్టు 22** నానో యూరియా గూర్చి మండల పరిధిలోని మహమ్మద్ నగర్ రైతు వేదికలో వ్యవసాయ ఏడి పుణ్యవతి ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కల్పించారు నానో యూరియా వాడడం వల్ల ప్రయోజనాలు ఉన్నాయని తెలియజేశారు ముఖ్యంగా పంటల వృద్ధి, అధిక దిగుబడి, నాణ్యత మెరుగవుతుంది. సంప్రదాయ యూరియాపై ఆధారాన్ని తగ్గించి ఖర్చు తగ్గుతుంది. మట్టి, నీటి కాలుష్యాన్ని తగ్గించి పర్యావరణాన్ని కాపాడుతుంది. హరిత గృహ వాయువుల ఉద్గారాలు తగ్గడంలో సహాయపడుతుందని తెలిపారు ప్రతి పంట సీజన్‌లో రెండు సార్లు వాడాలి. మోతాదు: 1 లీటర్ నీటికి 2 4 మిల్లీ లీటర్లు. . స్ప్రే చేసేందుకు అనువైన దశలు: విత్తిన 25–30 రోజులు తర్వాత మరియు పుష్పించే దశ. అనుకూల పంటలు: వరి, గోధుమ, పత్తి, 500 మిల్లీ బాటిల్ = ఒక యూరియా బస్తా పనితీరుకు సమానం.




కావున రైతులు నానో యూరియాను వినియోగించుకొని అధిక లాభాలు పొందాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో కృష్ణ ఎస్సై రంజిత్ రెడ్డి మండల వ్యవసాయ అధికారి స్వప్న జాదవ్, వ్యవసాయ విస్తరణ అధికారి సాహితి, రైతులు పాల్గొన్నారు

# పేదల ప్రజల అభివృద్ధి మా ప్రభుత్వ లక్ష్యం.

వట్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల లక్ష్మి శేషా రెడ్డి



**అల్లాదుర్గం. ఆగస్టు 22 ( ప్రజాజ్యోతి).** పేద ప్రజల ఆర్థిక అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ఈ ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని వట్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల లక్ష్మి శేషారెడ్డి తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన20 25 ఉపాధి హామీ పనుల.. జాతరలో భాగంగా వివిధ గ్రామాలకు సంబంధించి భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందని, పేదల ఆర్థిక అభివృద్ధి కోసం ఈ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా అల్లాదుర్గం వీరభద్ర స్వామి ఆలయ ఆవరణలో గుడికి సంబంధించి సౌచాలయానికి భూమి పూజ చేశారు. అలాగే మండలంలోని వివిధ గ్రామాల్లో ఉపాధి హామీ పనుల జాతరలో భాగంగా పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల శేషారెడ్డి, ఎంపీడీవో చంద్రశేఖర్, ఏపీవో సుధాకర్, ఏఈ రమేష్, గ్రామ కార్యదర్శి ప్రభాకర్, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బాల కిషన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాజు, సోషల్ మీడియా కోఆర్డినేటర్ జైపాల్, నాయకులు సురేష్ గౌడ్ బేతాయ, సుధాకర్, శ్రీశైలం, యాదయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ సక్కుబాయి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో ఎద్దు మృతి



**రేగోడు ప్రజా జ్యోతి : ఆగస్టు 22:** ఈరోజు రేగోడు మండల కేంద్రంలోని రేగోడ్ గ్రామానికి చెందిన జగిర్యాల నాగరాజు గౌడ్ వ్యవసాయ క్షేత్రంలో ఉన్న ట్రాన్స్ఫార్మర్ దగ్గర వెళ్లిన ఎద్దు మేతమేస్తూ వెళ్లి అకస్మాత్తుగా ప్రమాదవశాత్తు ట్రాన్స్ఫార్మర్ కి తగలడంతో అక్కడికక్కడే మృత్యువాత పడింది. దీని విలువ సుమారు 60000 ఉంటుందని యజమాని వెల్లడించడం జరిగింది కావున అధికారులు తనకు పరిహారం ఇప్పించగలరని రైతు కోరాడు

## ఫర్టిలైజర్ షాపుల్లో ఆకస్మిక తనిఖీలు



**రాయికోడ్ ఆగస్టు 22 (ప్రజాజ్యోతి)** మండలంలోని పలు ఫర్టిలైజర్ షాపులను స్థానిక ఎస్సై చైతన్య కిరణ్, ఏవో సారిక శుక్రవారం ఆకస్మిక తనిఖీలు చేశారు. ఎస్సై ఆయా షాపుల్లో స్టాక్ నిర్వహణ రికార్డులను, ఎరువుల బస్తాల లాట్ నంబర్లు, సోర్స్ మరియు లైసెన్స్ సర్టిఫికెట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు విక్రయిస్తే పీడీ యాక్ట్ కింద కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. రైతులు లైసెన్స్ పొందిన షాపుల్లోనే కొనుగోలు చేయాలని, తప్పనిసరిగా రశీదు తీసుకోవాలని సూచించారు. ఎక్కడైనా నకిలీ ఎరువులు గాని పురుగు మందులు అమ్మినట్లయితే స్థానిక పోలీస్ స్టేషన్లో లేదా వ్యవసాయ అధికారి కార్యాలయంలో సమాచారం అందించాలన్నారు. సమాచారం అందించినవారి పేర్లను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

## స్వంత నిధులతో గడ్డి మందు పిచికారి

యువ నాయకుడూరు నెల్లి రాజు



**కొల్చారం (ప్రజాజ్యోతి) ఆగస్టు 22** : గ్రామంలో మురికి వాడల వెంట పిచ్చి మొక్కలు చెత్త నేర్పపోవడంతో సమస్యను పరిష్కరించాలని సంకల్పంతో గ్రామానికి చెందిన కాంగ్రెస్ యువ నాయకుడు నెల్లి రాజు తన సొంత నిధులతో శుక్రవారం నాడు వాడ వాడల శుభ్రపరచెందు కు గడ్డి మందును పిచికారి చేయించారు. అలాగే పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని లార్వా ను తొలగించేందుకు దోమల మందు సైతం పిచికారి చేయించి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా నెల్లి రాజు మాట్లాడుతూ గ్రామ పరిసరాలు పరిశు భ్రతే లక్ష్యంగా మందులు పిచికారి చేయించినట్లు పేర్కొన్నారు. నెల్లి రాజు వెంట కొట్టాల బాలరాజ్, ప్రశాంత్ ,గురు, ప్రసాద్, మనోహార్ ,అనిల్, రమేష్ ,రాములు, కుమ్మరి మల్లేశం ,గుండారం శ్రీను తదితరులు ఉన్నారు.

# పల్లెల ప్రగతి కోసమే పనుల జాతర

**పనుల జాతర మహోత్తరమైన కార్యక్రమం**


**మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు**



**మెదక్( ప్రజాజ్యోతి ) : ఆగస్టు 22** : పల్లెల ప్రగతి కోసమే పనుల జాతర కార్యక్రమం ప్రారంభించుకోవడం జరిగిందని ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు పేర్కొన్నారు.శుక్రవారం మెదక్ నియోజకవర్గం లోని బాలనగర్ గ్రామంలో పనుల జాతర కార్యక్రమంలో భాగంగా డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, హౌసింగ్ పీడీ మాణిక్యం, పంచాయతీరాజ్ ఈ.ఈ నరసింహులు, ఇతర ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులతో కలిసి గ్రామపంచాయతీ భావన సముదాయానికి ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావ్ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురైన గ్రామీణ ప్రాంతాలను అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు తమ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా వేల కోట్ల రూపాయలతో పనుల జాతర కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని అన్నారు.మెదక్ నియోజకవ ర్గంలో 1. కోటి 20 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టిన గ్రామ పంచాయతీ భవనాలు పూర్తయి ప్రారంభించుకు టున్నామని మరియు పనుల జాతర కార్యక్రమంలో భాగంగా వివిధ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని అన్ని గ్రామాల్లో ఒకే రోజున ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నా రని . జాతర కార్యక్రమంలో పాలు పంచుకోవడం జరిగిందన్నా రు. ఉపాధి హామీ పథకం నిధులతో 20 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని, 92 వేల తో నిర్మించిన పశు వుల పాకను ప్రారంభించుకున్నామని తెలిపారు. ఉపాధి హామీ పథకంలో అత్యధిక పని దినాలు చేసిన ఉత్తమ వారికి శాలువాలతో సన్మానించుకోవడం జరిగిందన్నారు.ఈ ఆర్థిక సంవత్సరం మెదక్ నియోజకవర్గంలో ఉపాధి హామీ నిధులతో 80 లక్షల రూపాయల వ్యయంతో 04 గ్రామపంచాయతీ భవనాలు మంజూరయ్యాయని, 96 లక్షల రూపాయల వ్యయంతో 8 అంగన్వాడి సెంటర్స్ , పశు వుల పాక మేకలు షెడ్ పౌల్ట్రీ ఫారాలు, హార్టికల్చర్ సోప్ ఫిట్స్, కమ్యూనిటీ , శానిటరీ కాంప్లెక్స్, కిచెన్ షేడ్స్ నిర్మించుకోనున్నట్లు చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో సమగ్ర అభివృద్ధిని సాధించడం, నిరుపేద కూలీలకు జీవనోపాధి అవకాశాలు కల్పించడం, వివిధ శాఖల మధ్య సమన్వయంతో పనులు చేపట్టడం. దీని ప్రధాన ఉద్దేశంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత ప్రజా ప్రతినిధులు మాజీ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, శ్రీనివాస్ చౌదరి, ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శాంతియుత వాతావరణంలో గణేష్ ఉత్సవాలు నిర్వహించాలి.







**వాతావరణ కాలుష్య నివారణకు పర్యావరణహిత విగ్రహాలనే ప్రతిష్టించాలి**

**ల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య**

**డీజే సౌండ్లకు నిషేధం భక్తి గీతాలు, భజనలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొల్పాలి**

**జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్**



**సంగారెడ్డి ,ఆగస్టు 22 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి** :- జిల్లాలో గణేష్ ఉత్సవాలను ప్రశాంతవాతావరణంలో, మతసామరస్యానికి ప్రతీకగా నిర్వహించుకోవాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ల ఆధ్వర్యంలో జిల్లా అధికారులు, పోలీస్ శాఖ అధికారుల తో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... గణేష్ ఉత్సవాలు సహృద్భావ వాతావరణంలో జరగాలని, ప్రతి ఒక్కరు సంయమనం పాటించి జిల్లా ప్రతిష్ట పెంచేలా వేడుకలు జరుపుకోవాలని పిలుపునిచ్చారు.గణేష్ మండపాల ఏర్పాటులో జాగ్రత్తలు తీసుకోవాలని, వర్షాల కారణంగా విద్యుదాఘాతం బారిన పడకుండా అన్ని భద్రతా చర్యలు తీసుకోవాలని సూచించారు. మండపాలకు విద్యుత్ కనెక్షన్లు తప్పనిసరిగా ట్రాన్స్‌కో సిబ్బందిచే పొందాలని, షార్ట్ సర్క్యూట్‌లను నివారించే పరికరాలు అమర్చుకోవాలని తెలిపారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా, ప్రజలకు అసౌకర్యం లేకుండా మండపాలను ఏర్పాటు చేయాలని నిర్వాహకులకు సూచించారు. కలెక్టర్ ప్రత్యేకంగా పేర్కొంటూ, పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా మట్టితో చేసిన విగ్రహాలనే వినియోగించాలని, వాతావరణ కాలుష్య నివారణకు ప్రతి ఒక్కరు సహకరించాలని కలెక్టర్ పి. ప్రావీణ్య పిలుపునిచ్చారు. వినాయక నిమజ్జన కార్యక్రమాల రోజుల్లో జిల్లా అధికారులందరూ అత్యంత అప్రమత్తంగా ఉండి విధుల్లో జాగ్రత్తగా పాల్గొని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.విగ్రహాల ఊరేగింపు సమయంలో వాహనాల్లో ఎటువంటి యాంత్రిక సమస్యలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వినాయక నిమజ్జనం సందర్భంగా ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు సరిపడా క్రేన్లు, గజ ఈతగాళ్లు, అంబులెన్స్, తాగునీరు, బారికేడింగ్, లైటింగ్, పారిశుధ్య సదుపాయాలు అందుబాటులో ఉంచాలని సంబంధిత శాఖలను ఆదేశించారు. ఎస్పీ పరితోష్ పంకజ్ మాట్లాడుతూ, సమస్యాత్మక ప్రాంతాల్లో సీసీ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేస్తామని, ప్రతి మండప నిర్వాహకులు కూడా కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. డీజే సౌండ్లను నిషేధించామని, భక్తి గీతాలు, భజనలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనేలా చూడాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) చంద్రశేఖర్, నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ కలెక్టర్ ఉమా హారతి, డీఆర్ఓ పద్మజ రాణి, మున్సిపల్ అధికారులు, విద్యుత్ శాఖ, పోలీస్, రెవెన్యూ, అగ్నిమాపక శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## లిసిఎస్ఆర్ బాక్స్ (క్సరబాక్స్) సంస్థ ఐబిఎం స్కిల్స్‌బిల్డ్ (ఐబీమ్ స్కిల్సబిల్డ్) తో కలిసి నిర్వహిస్తున్న ఆటమ్ సర్టిఫికేషన్ ప్రోగ్రామ్

**- సాయి ప్రసాద్ స్వామి అంత్వార-**

**కల్హే ర్ /నారాయణఖేడ్. 22. ఆగస్టు ప్రజా జ్యోతి** సంగారెడ్డి జిల్లాలోని సరిహద్దు నియోజకవర్గం నారాయణఖేడ్ లో పరిచయం శ్రీనివాస డిగ్రీ కాలేజీలో జరిగింది. ఈ సందర్భంగా సాయి ప్రసాద్ స్వామి అంత్వార్ మాట్లాడుతూ అవగాహన సెషన్‌లో 120 మందికి పైగా విద్యార్థులు పాల్గొన్నారు. 10 రోజుల పాటు ఉచితంగా అందించే ఈ ప్రోగ్రామ్‌లో ఫ్రమ్ క్యూరియస్ క్రియేటర్ (సెప్టెంబర్ 29 అక్టోబర్ 9) మరియు క్రాక్ యువర్ కెరీర్: ఆల్ పవర్. ప్లేసెమెంట్ అసిస్టెంట్ (సెప్టెంబర్ 30 అక్టోబర్ 10) అనే రెండు లెర్నింగ్ పాథ్‌లు ఉన్నాయి. విద్యార్థులు ఈ కార్యక్రమం ద్వారా ప్రాజెక్టుల్లో పాల్గొని ప్రాక్టికల్‌గా నేర్చుకునే అవకాశం పొందడంతో పాటు, కెరీర్‌కి అవసరమైన నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవచ్చు. అంతేకాకుండా, ఐబీమ్ స్కిల్సబిల్డ్ నుండి సర్టిఫికెట్లు, డిజిటల్ బ్యాడ్జ్‌లు కూడా పొందవచ్చు. విద్యార్థులకు ఇది గొప్ప అవకాశం అని నిర్వాహకులు తెలిపారు.

## నిర్మాణంలో ఉన్న 50 పడకల ఆసుపత్రిని సందర్శించిన జిల్లా కోఆర్డినేటర్



**కౌడిపల్లి ప్రజా జ్యోతి ఆగస్టు 22** మండల కేంద్రంలోని నిర్మాణ దశలో ఉన్న 50 పడకల ఆసుపత్రిని శుక్రవారం రోజున జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ శివదాయాల్ సందర్శించారు గదులన్నిటిని పరిశీలించారు అనంతరం మాట్లాడుతూ త్వరితగతిన భవనాన్ని పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్కు తెలియజేయడం జరిగిందని తెలిపారు కార్యక్రమంలో ఈ మహేష్ తదితరులున్నారు

## ప్రతిష్టాత్మకంగా పనుల జాతర పనులు

**నూతన చెక్ డ్యాం నిర్మాణానికి శంకుస్థాపన**



**కొల్చారం (ప్రజాజ్యోతి ) ఆగస్టు 22** : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పనుల జాతర కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలో ని పోతిరెడ్డిపల్లి గ్రామ పంచాయతీ నందు శుక్రవారం ఉపాధి హామీ పథకంలో భాగంగా నూతన చెక్ డ్యామ్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఉపాధి హామీ పథకం లొ భాగంగా 2025 సంవత్సరంలో నిర్మించిన పశువుల పాకళ్ళు, కోళ్ల ఫార్రం షెడ్డులను ప్రారంభించారు.లబ్దిదారులకు ప్రొసీడింగ్ కాపీల్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి కృష్ణవేణి , ఏపీవో సుధాకర్, పంచాయతీ కార్యదర్శి భూమేష్, టిఏ సువార్త, ఫీల్డ్ అసిస్టెంట్ యాదుల్,గ్రామ పెద్దలు వజ్జల చంద్రశేఖర్ రెడ్డి, పి శ్రీనివాస్ గౌడ్, డి రూప్ల గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఆరు నెలల్లో బుదేరా సాంఘిక సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాలను తెలంగాణకే రోల్ మోడల్ గా మారుస్తా





**మంత్రి దామోదర్ రాజనర్సింహ మునిపల్లి మండలంలో రూ.70 కోట్ల అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన**

**నియోజకవర్గంలో విద్యా, వైద్య, రవాణా సౌకర్యాల మెరుగు కు ప్రత్యేక శ్రద్ధ**

**సింగూరును టూరిస్ట్ హబ్ గా మారుస్తా**

**కలెక్టర్ పి.ప్రావీణ్య తో కలిసి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి**



**మునిపల్లి ఆగస్టు 22 ప్రజాజ్యోతి:-** ఆరు నెలలలో బుదేరా లోని సాంఘిక సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాలను తెలంగాణ రాష్ట్రంలో రోల్ మోడల్ గా తీర్చిదిద్దనున్నట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ పి . ప్రావిణ్య తో కలిసి అందోల్ నియోజకవర్గ పరిధిలోని మండలంలో ని వివిధ గ్రామాలలో రూ.70 కోట్ల రూపాయలతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు మంత్రి దామోదర్ రాజనర్సింహ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా బుదేరా సాంఘిక సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాలలో విద్యార్థులను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ... బుదేరా కళాశాలలో విద్యార్థులకు అవసరమైన అన్ని రకాల సౌకర్యాలను మెరుగుపరిచి రానున్న ఆరు నెలల్లో కళాశాలను తెలంగాణ రాష్ట్రంలోని అన్ని కళాశాలలకు రోల్ మోడల్ గా మార్చేలా కృషి చేయనున్నట్లు తెలిపారు. కళాశాలలో చదివే విద్యార్థులకు భద్రత కల్పించడంతోపాటు మెరుగైన వసతులు కల్పించనున్నట్లు అధునాతన సౌకర్యాలతో కూడిన ల్యాబ్ లు, డిజిటల్ తరగతి గదులు, మెరుగైన ఫర్నిచర్, లైబ్రరీ ఏర్పాటు చేయనున్నట్లు విద్యార్థులకు అవసరమైన అన్ని రకాల సౌకర్యాలు కళాశాలలో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అనంతరం మండలంలోని కళాశాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించారు. పాఠశాలలో మౌలిక వసతుల మెరుగుకు కృషి వర్షాలకు దెబ్బతిన్న రోడ్లను మంత్రి పపరిశీలించారు.వెంటనే భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న రోడ్ల మరమ్మతులకు నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. మునిపల్లి మండలం అల్లాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో సంక్షేమ పథకాలు అమలుపై సమీక్ష జరిపి గ్రామస్తులతో మాట్లాడారు. సింగూర్ ప్రాజెక్టును టూరిస్ట్ హబ్ గా మారుస్తా: మంత్రి దామోదర్ రాజనర్సింహ త్వరలో సింగూరు ప్రాజెక్ట్ ను టూరిస్ట్ హబ్ గా మార్చనున్నట్లు మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారు. మునిపల్లి మండలంలోని గార్లపల్లి హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం పనులు ప్రారంభించిన తర్వాత జరిగిన సమావేశంలో మంత్రి మాట్లాడారు. బుదేరా నుండి సీరూరు వరకు సింగూరు బ్యాక్ వాటర్ వెంట రెండు లైన్ల రోడ్డు ఏర్పాటు కోసం రూ. 60 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ రోడ్డు నిర్మాణంలో భాగంగా గార్లపల్లిలో హై లెవెల్ వంతెన ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ రోడ్డుతో సింగూరు ప్రాజెక్టు వెనుక భాగంలోని రాయికోడ్ మునిపల్లి మండలాలలో గ్రామాలు అభివృద్ధి చెందనున్నట్లు తెలిపారు. రాష్ట్ర రాజధాని హైదరాబాదు కు 100 కిలోమీటర్ల లోపు ఉన్న పెద్ద ప్రాజెక్టు సింగూరు ప్రాజెక్టు అన్నారు. సింగూరు ప్రాజెక్టును టూరిజం హబ్ గా మార్చడానికి కృషి చేయనున్నట్లు తెలిపారు సింగూరు ప్రాజెక్టు మధ్యలో రామచంద్రాపురం శివారులో నీట మునుగకుండా ఉన్న 15 ఎకరాల విస్తీర్ణం లోని భూమిలో రిసార్ట్ హెూటలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో సింగూరు బ్యాక్ వాటర్ వెంట గ్రామాలలో ప్రభుత్వ ప్రైవేటు ఆధ్వర్యంలో రిసార్ట్లో ఏర్పాటు కానున్నట్లు తెలిపారు. హైదరాబాదు నుండి సింగూరు ప్రాజెక్టు చూడడానికి వచ్చే టూరిస్టులు సింగూరు ప్రాజెక్టును చూసి పడవలలో రామచంద్రపురం రిసార్ట్ కు వచ్చి మధ్యాహ్నం భోజనం చేసుకొని రాత్రి సింగూరు బ్యాక్ వాటర్ వెంట వెలిసే రిసార్టలో విశ్రాంతి తీసుకునేలా టూరిస్టు హబ్ ను తీర్చిదిద్దనున్నట్లు తెలిపారు. బుదేరా సిరూరు రోడ్డు ఏర్పాటుతోపాటు సింగీతం నుండి కోడూరు వరకు రోడ్డు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు ఈ రెండు రోడ్ల నిర్మాణంతో సింగూరు బ్యాక్ వాటర్ గ్రామాలకు మెరుగైన రోడ్డు రవాణా సౌకర్యాలు కలగడంతో పాటు ఈ ప్రాంతం టూరిస్ట్ హబ్ గా మారనున్నట్లు మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారు. రూ. 70 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి: మునిపల్లి పర్యటన సందర్భంగా మంత్రి అభివృద్ధి పనులకు మంత్రి దామోదర రాజనర్సింహ శుక్రవారం శంకుస్థాపన చేశారు. మంత్రి శుక్రవారం శంకుస్థాపన చేసిన అభివృద్ధి పనుల వివరాలు ఇలా ఉన్నాయి. 2.20 కోట్లతో సాంఘీక సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాల, బుదేర లో లక్షలతో కళాశాలలో మౌళిక సదుపాయాలు 98 లక్షలతో మునిపల్లి-ఖమ్మంపల్లి బి.టి. రోడ్డు నిర్మాణం 1.24 కోట్లతో మోడల్ స్కూల్, మునిపల్లిలో చేసిన పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం. 34.50 లక్షలతో యస్.సి. బాయ్స్ హాస్టల్, మునిపల్లిలో పలు అభివృద్ధి పనులు 1.96 కోట్లతో మునిపల్లి చందాపూర్ బి.టి.రోడ్డు నిర్మాణం 1.26 కోట్లతో పి.డబ్ల్యుడి రోడ్డు - తక్కెడల్లి బి.టి. రోడ్డు నిర్మాణం. 57.50 లక్షలతో కె.జి.బి.వి. తాటిపల్లి లో మౌళిక సదుపాయాలు, 37 లక్షలతో నిర్మించిన వంటశాల, ఇతర మరమ్మత్తులకు ప్రారంభోత్సవం 42 కోట్లతో తాటిపల్లి-మక్తక్యాసారం డబల్ రోడ్డు నిర్మాణం, 17 కోట్లతో గార్లపల్లిలో హైలెవెల్ బ్రిడ్జ్ నిర్మాణం తదితర అభివృద్ధి పనులకు మంత్రి దామోదర్ రాజనర్సింహ కలెక్టర్ పి ప్రావీణ్య త తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాల చైర్మన్ అంజయ్య, సంగారెడ్డి రెవెన్యూ డివిజనల్ అధికారి రవీందర్ రెడ్డి, పంచాయతీరాజ్ అధికారులు, ఆర్ అండ్ బి అధికారులు, ఉపాధ్యాయులు ప్రిన్సిపల్స్, వివిధ శాఖల సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రభుత్వం ఈ జి ఎస్ పనులు జాతర.

**సమావేశంలో పాల్గొన్న నారాయణఖేడ్ ఎమ్మెల్యే పి సంజీవరెడ్డి.**



**కల్హే ర్. 22. ఆగస్టు ట ప్రజా జ్యోతి...ఈ** సంగారెడ్డి జిల్లాలోని నారంకే నియోజకవర్గం సంయుక్త మండలమైన కల్హే ర్ నాగధర్ గ్రామంలో గల యువత ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పనులు జాతర సందర్భముగా ఫౌల్టీ ఫామ్ ను .ఎమ్మెల్యే నారాయణఖేడ్ డాక్టర్.పి సంజీవరెడ్డి ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బలహీన బడుగు వర్గాల కొరకు యువత యువతీ కొరకు అభివృద్ధి ధ్యేయంగా ముందుండి నడిపిస్తున్న మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి యొక్క ఆదేశాలతో పనుల జాతర అనే ముఖ్య ఉద్దేశంతో ప్రతి ఒక్కరికి పనులు కల్పించాలని సదువు దేశంతో వడ్రంగులు. తాపీ మేస్త్రి. పౌల్ట్రీ ఫార్మ్ గోర్లు మేకల సిమెంట్ బ్రిక్స్ తదితర మేలుకోలు కలిగిన యువకులకు మంచి సదవకాశం అని తెలిపారు ఇట్టి సదవైకాశాన్ని అర్హత ఉన్న యువతి యువకులు ఉపయోగించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ కల్హేర్, రమేష్ బాబు.మండల ప్రత్యేక అధికారి ఎంపీవో పంచాయతీ కార్యదర్శి,టీ. ఏ., ఈసీ స్థానిక నాయకులు ప్రజలు యువతి యువకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## పోలీస్ స్టేషన్లో మొక్కలు నాటిన ఎస్సై



**అల్లాదుర్గం ఆగస్టు 22(ప్రజాజ్యోతి)** అల్లాదుర్గం.. వన మహెూత్సవం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో ఎస్సై శంకర్ మొక్కలను నాటారు. సందర్భంగా మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలని కోరారు. మొక్కలు నాటడం వల్ల అవి చెట్లుగా ఎదిగి మంచి ఆక్సిజన్ తో పాటు వర్షాలు సమృద్ధిగా కురుస్తాయని, పంటలు బాగా పండుతాయి అని తెలిపారు. పోలీసు సిబ్బందికి పాల్గొన్నారు.

## కమలాపూర్ లో ప్రారంభమైన పనుల జాతర.....



**పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతిబీ** గ్రామీణ అభివృద్ధి ఉపాధి పల్లెలలో మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పనుల జాతర 2025 కార్యక్రమాన్ని శుక్రవారం పెద్ద శంకరంపేట మండలం కమలాపూర్ గ్రామపంచాయతీలో ప్రారంభించారు.. పంచాయతీ కార్యదర్శి రాజేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ పనుల జాతరలో భాగంగా కమలాపూర్ గ్రామం ఎస్సీ కాలనీ లో సిసి రోడ్డు నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలతో రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభించినట్లు తెలిపారు.. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, కుంట్ల శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ స్వప్న రాజేష్ దేశ్పాండే స్థానిక ప్రజలు నాయకులు లు పాల్గొన్నారు....

# ఆరు నెలల్లో బుదేరా సాంఘిక సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాలను తెలంగాణకే రోల్ మోడల్ గా మారుస్తా

మంత్రి దామోదర్ రాజనర్సింహ .

మునిపల్లి మండలంలో రూ.70 కోట్ల అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన

నియోజకవర్గంలో విద్యా, వైద్య, రవాణా సౌకర్యాల మెరుగు కు ప్రత్యేక శ్రద్ధ

సింగూరును టూరిస్ట్ హబ్ గా మారుస్తా

కలెక్టర్ పి.ప్రావీణ్య తో కలిసి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి



**సంగారెడ్డి , ఆగస్టు 22 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-** ఆరు నెలలలో బుదేరా లోని సాంఘిక సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాలను తెలంగాణ రాష్ట్రంలో రోల్ మోడల్ గా తీర్చిదిద్దనున్నట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ పి . ప్రావిణ్య తో కలిసి అందోల్ నియోజకవర్గ పరిధిలోని మండలంలో ని వివిధ గ్రామాలలో రూ.70 కోట్ల రూపాయలతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు మంత్రి దామోదర్ రాజనర్సింహ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా బుదేరా సాంఘిక సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాలలో విద్యార్థులను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ... బుదేరా కళాశాలలో విద్యార్థులకు అవసరమైన అన్ని రకాల సౌకర్యాలను మెరుగుపరిచి రానున్న ఆరు నెలల్లో కళాశాలను తెలంగాణ రాష్ట్రంలోని అన్ని కళాశాలలకు రోల్ మోడల్ గా మార్చేలా కృషి చేయనున్నట్లు తెలిపారు. కళాశాలలో చదివే విద్యార్థులకు భద్రత కల్పించడంతోపాటు మెరుగైన వసతులు కల్పించనున్నట్లు అధునాతన సౌకర్యాలతో కూడిన ల్యాబ్ లు, డిజిటల్ తరగతి గదులు, మెరుగైన ఫర్నిచర్, లైబ్రరీ ఏర్పాటు చేయనున్నట్లు విద్యార్థులకు అవసరమైన అన్ని రకాల సౌకర్యాలు కళాశాలలో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అనంతరం మండలంలోని కళాశాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించారు. పాఠశాలలో మౌలిక వసతుల మెరుగుకు కృషి చేయునట్లు తెలిపారు. గత వారం రోజులుగా కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న రోడ్లను మంత్రి పపరిశీలించారు.వెంటనే భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న రోడ్ల మరమ్మతులకు నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. మునిపల్లి మండలం అల్లాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో సంక్షేమ పథకాలు అమలుపై సమీక్ష జరిపి గ్రామస్తులతో మాట్లాడారు. సింగూర్ ప్రాజెక్టును టూరిస్ట్ హబ్ గా మారుస్తా: మంత్రి దామోదర్ రాజనర్సింహ త్వరలో సింగూరు ప్రాజెక్ట్ ను టూరిస్ట్ హబ్ గా మార్చునున్నట్లు మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారు. మునిపల్లి మండలంలోని గార్లపల్లి హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం పనులు ప్రారంభించిన తర్వాత జరిగిన సమావేశంలో వాటర్ వెంట రెండు లైన్ల రోడ్డు ఏర్పాటు కోసం రూ. 60 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ రోడ్డు నిర్మాణంలో భాగంగా గార్లపల్లిలో హై లెవెల్ వంతెన ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ రోడ్డుతో సింగూరు ప్రాజెక్టు వెనుక భాగంలోని రాయికోడ్ మునిపల్లి మండలాలలో గ్రామాలు అభివృద్ధి చెందనున్నట్లు తెలిపారు. రాష్ట్ర రాజధాని హైదరాబాదు కు 100 కిలోమీటర్ల లోపు ఉన్న పెద్ద ప్రాజెక్టు సింగూరు ప్రాజెక్టు అన్నారు. సింగూరు ప్రాజెక్టును టూరిజం హబ్ గా మార్చడానికి కృషి చేయనున్నట్లు తెలిపారు సింగూరు ప్రాజెక్టు మధ్యలో రామచంద్రాపురం శివారులో నీట మునుగకుండా ఉన్న 15 ఎకరాల విస్తీర్ణం లోని భూమిలో రిసార్ట్ హొటలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో సింగూరు బ్యాక్ వాటర్ వెంట గ్రామాలలో ప్రభుత్వ ప్రైవేటు ఆధ్వర్యంలో రిసార్ట్లో ఏర్పాటు కానున్నట్లు తెలిపారు. హైదరాబాదు నుండి సింగూరు ప్రాజెక్టు చూడడానికి వచ్చే టూరిస్టులు సింగూరు ప్రాజెక్టును చూసి పడవలలో రామచంద్రపురం రిసార్ట్ కు వచ్చి మధ్యాహ్నం భోజనం చేసుకొని రాత్రి సింగూరు బ్యాక్ వాటర్ వెంట వెలిసే రిసార్టులో విశ్రాంతి తీసుకునేలా టూరిస్టు హబ్ ను తీర్చిదిద్దనున్నట్లు తెలిపారు. బుదేరా సిరూరు రోడ్డు ఏర్పాటుతోపాటు సింగీతం నుండి కోడూరు వరకు రోడ్డు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు ఈ రెండు రోడ్ల నిర్మాణంతో సింగూరు బ్యాక్ వాటర్ గ్రామాలకు మెరుగైన రోడ్డు రవాణా సౌకర్యాలు కలగడంతో పాటు ఈ ప్రాంతం టూరిస్ట్ హబ్ గా మారనున్నట్లు మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారు. రూ. 70 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి: మునిపల్లి పర్యటన సందర్భంగా మంత్రి మండలంలో ని వివిధ గ్రామాలలో రూ. 70 కోట్ల నిధులతో పలు అభివృద్ధి పనులకు మంత్రి దామోదర రాజనర్సింహ శుక్రవారం శంకుస్థాపన చేశారు. మంత్రి శుక్రవారం శంకుస్థాపన చేసిన అభివృద్ధి పనుల వివరాలు ఇలా ఉన్నాయి. 2.20 కోట్లతో సాంఘీక సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాల, బుదేర లో ఆదనపు తరగతి గదులు మరియు ప్రహారీ గోడ నిర్మాణం. 43 లక్షలతో కళాశాలలో మౌళిక సదుపాయాలు 98 లక్షలతో మునిపల్లి-ఖమ్మంపల్లి బి.టి. రోడ్డు నిర్మాణం 1.24 కోట్లతో మోడల్ స్కూల్, మునిపల్లిలో చేసిన పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం.34.50 లక్షలతో యస్.సి. బాయ్స్ హాస్టల్, మునిపల్లిలో పలు అభివృద్ధి పనులు 1.96 కోట్లతో మునిపల్లి చందాపూర్ బి.టి.రోడ్డు నిర్మాణం 1.26 కోట్లతో పి.డబ్ల్యుడి రోడ్డు - తక్కెడల్లి బి.టి. రోడ్డు నిర్మాణం. 57.50 లక్షలతో కె.జి.బి.వి. తాటిపల్లి లో మౌళిక సదుపాయాలు, 37 లక్షలతో నిర్మించిన వంటశాల, ఇతర మరమ్మత్తులకు ప్రారంభోత్సవం 42 కోట్లతో తాటిపల్లి-మక్తక్యాసారం డబల్ రోడ్డు నిర్మాణం, 17 కోట్లతో గార్లపల్లిలో హైలెవెల్ బ్రిడ్జ్ నిర్మాణం తదితర అభివృద్ధి పనులకు మంత్రి దామోదర్ రాజనర్సింహ కలెక్టర్ పి ప్రావీణ్య త తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాల చైర్మన్ అంజయ్య, సంగారెడ్డి రెవెన్యూ డివిజనల్ అధికారి రవీందర్ రెడ్డి, పంచాయతీరాజ్ అధికారులు, ఆర్ అండ్ బి అధికారులు, ఉపాధ్యాయులు ప్రిన్సిపల్స్, వివిధ శాఖల సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# పనుల జాతరను రైతులు వినియోగించుకోవాలి...

ఇన్చార్జ్ ఎంపీడీవో షాకీర్ హాలీ.....

**పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతిబీ** జాతీయ ఉపాధి హామీ పథకం పనుల జాతర ద్వారా రైతులు పశువులపాక గొర్రెల షెడ్డు ఇంకుడు గుంతలు పనులను సద్వినియోగం చేసుకోవాలని పెద్ద శంకరంపేట ఇన్చార్జ్ ఎంపీడీవో షాకీర్ ఆలీ పేర్కొన్నారు. శుక్రవారం మల్కాపూర్ గ్రామంలో పశువుల పాకను ప్రారంభించారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి స్వప్న, టెక్నికల్ అసిస్టెంట్ మోహన్ ఫీల్డ్ అసిస్టెంట్ నర్సింలు రైతులు సంగయ్య, దాసరి నారాయణ,



తదితరులున్నారు....

## చలో సెక్రటేరియట్ వెళ్తున్న బిజెపి నాయకులు అరెస్ట్

**అల్లాదుర్గం ఆగస్టు 22 (ప్రజాజ్యోతి)** అల్లాదుర్గం. రాష్ట్రంలో




గ్రామపంచాయతీలలో.. చెరువులు రోడ్లు యూరియా కొరత పై రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు చలో సెక్రటేరియట్ కు వెళ్తున్న బిజెపి నాయకులు పోలీస్ స్టేషన్ కు తరలించి హౌస్ అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం భారీ వర్షాలకు అతలాకుతమైన చెరువులు, రోడ్లు, బాగు చేయడంలో విఫలమైందని, రైతులకు యూరియా కొరత సృష్టించి రైతన్న మోసం చేస్తుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కాలరాములు, రమేష్, బాలరాజ్, తదితరులు ఉన్నారు.

## ప్రశాంత వాతావరణంలో పండగ జరుపు కోవాలి...

పెద్ద శంకరంపేట ఎస్సై ప్రవీణ్ రెడ్డి...



**పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి న్యూస్బీ** వినాయక చవితి నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలో స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో శుక్రవారం మండలంలోని వివిధ గ్రామాల యువజన సంఘాలకు వినాయక మండప నిర్వహకులకు పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ. ప్రజలు ప్రశాంత వాతావరణంలో వినాయక చవితి పండగను జరుపుకోవాలని అన్నారు..వినాయక మండప ఏర్పాటుకు ఆన్లైన్లో అనుమతి తప్పనిసరి తీసుకోవాలన్నారు. ఆన్లైన్ దరఖాస్తు వినాయక చవితి మూడు రోజుల ముందు స్థానిక స్టేషన్లో అందించాలన్నారు.. డీజే సౌండ్ బాక్సులు అనుమతి లేదన్నారు. గ్రామాలలో మండపాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మండపాల ఏర్పాటుకు విద్యుత్ అధికారుల ఫైర్ స్టేషన్ అధికారుల అనుమతి పొందాలన్నారు. ప్రజల నుండి ఫిర్యాదు వస్తే సంబంధిత నిర్వాహకులపై కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. మండపం నిర్వహించే ఇద్దరు సభ్యులు బాధ్యత వహించాలని ఏ అవాంఛనీయ సంఘటన జరగకుండా ఆ మండప బాధ్యులు చూసుకోవాలన్నారు. రోడ్డుపైన మండపాలు నిర్వహించకూడదని ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా మండపాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. యువత మద్యానికి దూరంగా ఉండి ప్రశాంతంగా పండగ వాతావరణం లో వినాయక చవితి వేడుకలను నిర్వహించుకోవాలని సూచించారు.. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది నాయకులు వివిధ గ్రామాల యువకులు మండప నిర్వహకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

# గణేష్ ఉత్సవాల భాగంగా శాంతి కమిటీ నిర్వహణ..





సబ్ ఇన్స్పెక్టర్ .ఎస్. మధుసూదన్ రెడ్డి

**కల్హే ర్ 22. ఆగస్టు ట ప్రజా జ్యోతి . ఊ** సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గం మండల కేంద్రమైన కల్హే ర్ లో అన్ని గ్రామాల గణేష్ ఉత్సవాల నిర్వాహకులతో మరియు స్థానిక అన్ని మతాలకు చెందిన చిన్న. పెద్ద. రాజకీయ నాయకులు. మేధావులు. పండితులు.తో శాంతి కమిటీని నిర్వహించడం జరిగింది ముఖ్య ఉద్దేశం. గణేష్ ఉత్సవాలను నిర్వహించడం అందరి సహాయ సహకారలతో శాంతి సామరస్యాలతో శాంతిని భంగం కలిగించకుండా గణపతి నవరాత్రులను నిర్వహించుకోవాలని పోలీస్ ల సూచన. గణపతి మండప నిర్వాహకులు ఇవి తప్పక చేయండి మండపం ఏర్పాటు కోసం ఆన్లైన్లో పర్మిషన్ తీసుకోండి మండప నిర్మాణాన్ని నిపుణులకు అప్పగించండి. సొంతంగా విద్యుత్ పనులు చేసుకోవద్దు, నిపుణులతో చేయించండి. రోడ్డును పూర్తిగా ఆక్రమిస్తూ మండపం నిర్మించొద్దు ట్రాఫిక్కు అంతరాయం కలిగించకుండా నవరాత్రులు జరుపుకోండి మండపం దగ్గర సీసీటీవీలు ఏర్పాటు చేసుకోవడం మంచిది మండప నిర్వాహకులు వాలంటీర్లను నియమించుకోండి వ్యక్తుల కదలికలపై నిఘా పెట్టండి స్థానిక పోలీసులతో సమన్వయం చేసుకోండి

# మాధవానంద స్వామిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి

టపాసులు కాల్చి స్వాగతం పలికిన కాంగ్రెస్ శ్రేణులు

**కొల్చారం (ప్రజాజ్యోతి ) ఆగస్టు 22 :** ఆరు నెలల తర్వాత మొదటిసారిగా కొల్చారం మండలం పర్యటనకు వచ్చిన మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ఆయన అభిమానులు పెద్ద ఎత్తున టపాసులు కాల్చి రంగంపేటలో ఘన స్వాగతం పలికారు. చతుర్మాస దీక్షలో ఉన్న రంగంపేట మదనానంద సరస్వతి ఆశ్రమ పీఠాధిపతి మాధవానంద సరస్వతి స్వామిని శుక్రవారం నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి లు ఆశ్రమంలో దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆశ్రమంలోని గురుపాదుకలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గుండె శస్త్ర చికిత్స అనంతరం మొదటిసారిగా మండల పర్యటనకు వచ్చిన మదన్ రెడ్డికి మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రంగంపేట బస్టాండ్ వద్ద పెద్ద ఎత్తున టపాసులు కాల్చి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు మల్లేశం గౌడ్, మాజీ ఎంపీపీ సావిత్రి రెడ్డి, పార్టీ రాష్ట్ర నాయకులు పైడి శ్రీధర్ గుప్తా, నర్సాపూర్ సహకార సంఘం చైర్మన్ రాజు యాదవ్, అప్పాజీపల్లి,రంగంపేట ,పోతంశెట్టిపల్లి మాజీ సర్పంచ్ లు నాయిని వెంకట్ గౌడ్ గజిని, బండి సుజాత రమేష్, గడ్డమీది నర్సిములు, శివ్వప్ప గారి మాధవి శ్రీశైలం, రంగంపేట



గ్రామ పార్టీ అధ్యక్షులు అధ్యక్షుడు గొండ కృష్ణ,కాంగ్రెస్ నాయకులు వెంకట్ గౌడ్, సాయగౌడ్, రంగంపేట పిఎసిఎస్ మాజీ చైర్మన్ వంజరి మల్లేశం, దుర్గేష్ గౌడ్, రవీందర్ గౌడ్, నాగరాజు,లలిత, నగరం నాగరాజుతదితరులు పాల్గొన్నారు. కార్యకర్తల్లో జోష్ నింపిన మాజీ ఎమ్మెల్యే పర్యటన స్థానిక సంస్థలు ఎన్నికలు దగ్గర పడుతున్న వేళ తన గుండె ఆపరేషన్ తరువాత మొదటిసారి కొల్చారం మండలం రంగంపేటకు వచ్చిన మదన్ రెడ్డి పర్యటన స్థానిక కాంగ్రెస్ నాయకుల్లో జోష్ నింపింది. కొల్చారం మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమానికి ఉత్సాహంగా హాజరయ్యారు. ఆరు నెలల తర్వాత తమ అభిమాన నాయకుడు రావడంతో రంగంపేటలో కార్యకర్తలు టపాసులు కాల్చి మదన్ రెడ్డికి ఘన స్వాగతం పలికిన అనంతరం రంగంపేటలో మాధవానంద సరస్వతి స్వామిని దర్శించుకున్నారు.

# గ్రామాల అభివృద్ధికి... కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

**అంగన్వాడి భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు**

**మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ మోహన్**

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేసి నిధులు కేటాయిస్తున్నట్లు వంటిమామిడి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ మోహన్, గజ్వేల్ నియోజకవర్గ కాంగ్రెస్ ప్రచార కమిటీ చైర్మన్ నిమ్మ రంగారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం చాంద్ ఖాన్ మక్తా, మర్కుక్, ఇప్పలగూడ గ్రామాలలో అంగన్వాడీ కేంద్రాలకు వారు శంకుస్థాపన చేసిన సందర్భంగా మాట్లాడారు. అర్హులైన ప్రతి పేదకు సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డులు, ఇండ్లు మంజూరి చేస్తున్నట్లు స్పష్టం చేశారు. అంతేకాకుండా ఇచ్చిన హామీ మేరకు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ 500 కే వంట గ్యాస్ సిలిండర్, 200 ల యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ తదితర వర్తింపజేస్తూ ప్రజా ప్రభుత్వంగా పేరు తెచ్చుకున్నట్లు తెలిపారు. ముఖ్యంగా వ్యవసాయ రంగానికి పెద్దపీట వేస్తూ ఏకకాలంలో రూ 2 లక్షల రుణమాఫీ వర్తింపజేసిన ఘనత



సీఎం రేవంత్ రెడ్డికి దక్కుతుందని వివరించారు. ఈ కార్యక్రమాల్లో మాజీ ఎంపీపీ వైస్ ప్రెసిడెంట్ ముత్యంరెడ్డి, మాజీ ఎంపీటీసీ సజనిత బిక్షపతి రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు పోతగళ్ల రవి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు బాలకృష్ణ రెడ్డి, మర్కుక్ మండల పార్టీ అధ్యక్షులు కనకయ్య గౌడ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపు సంఘానికి నిర్మాణ పనులు ప్రారంభం చేసిన పిసిసి సభ్యులు మున్నూరు కిషన్ ,

పిఎసిఎస్ మాజీ చైర్మన్ కులకర్ణి శ్యామ్ రావు



**రేగోడ్ ప్రజాజ్యోతి (22 ఆగస్టు):** మండల కేంద్రమైన రేగోడు గ్రామంలో మున్నూరు కాపు సంఘ భవనానికి నిర్మాణ పనుల్లో భాగంగా పిసిసి మున్నూరు కిషన్ కులకర్ణి శ్యామ్ రావు గ్రామ మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు నాల్ చెరువు రాధా కిషన్ ఆధ్వర్యంలో పనులు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘానికి అభివృద్ధికి తోడ్పడుతానని గ్రామ అధ్యక్షుడు తెలిపారు కార్యక్రమంలో ఎంపీడీవో సీతారామమ్మ, ఆర్డబ్ల్యూఎస్ఏఈ నందకిషోర్, మండల నాయకులు మాజీ సర్పంచ్ మన్నె భాస్కర్, మాజీ ఎంపిటిసి మన్నె నరేందర్ మండల కోఆప్షన్ సభ్యులు చోటు మియా మాజీ జెడ్పిటిసి రాజేందర్ పటేల్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు పీర్య నాయక్, సంఘ సభ్యులువెన్నెల రాజు ,మున్నూరు మల్లేశం ,శివరాజ్ తదితరులు పాల్గొన్నారు

# అసంపూర్తిగా పనులు.. అవస్థల్లో విద్యార్థులు



**నర్సాపూర్ (ప్రజాజ్యోతి)** మండల పరిధి రుస్తుంపేట గ్రామంలోని ఉన్నత మరియు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను శుక్రవారం భాజపా మెదక్ జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ మల్లేష్ గౌడ్ సందర్శించారు. పాఠశాలలోని మూత్రశాలలు, మరుగుదొడ్లు అసౌకర్యంగా ఉన్నాయని ఆరా తీశారు. పాఠశాల చుట్టూ ప్రహరీ గోడ పనుల నిమిత్తం అర కొరకువగా మూత్రశాలను నిర్మించగా, అది ఉపయోగానికి అసౌకర్యంగా మారిందన్నారు. విద్యార్థులు మధ్యాహ్న భోజనం చేయడానికి ఏర్పాటు చేసిన డైనింగ్ హాల్ పనులు కూడా అసంపూర్తిగానే ఉన్నాయని ఆరోపించారు. పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు సక్రమమైన వసతులు లేక అవస్థలు పడుతున్నారని తెలియజేశారు. విషయమై మెదక్ ఎంపీ రఘునందన్ రావుకు చరవాణి ద్వారా తెలియగా సానుకూలంగా స్పందించిన ఆయన కాంట్రాక్టర్లు పనుల పూర్తి అనంతరం బిల్లు సాంక్షన్ చేయిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. జిల్లా ఉపాధ్యక్షులు నారాయణ రెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు శంకర్, మండల అధ్యక్షుడు నీలి నాగేష్, పట్టణ అధ్యక్షుడు చంద్రయ్య, మండల ఉపాధ్యక్షులు శ్రీకాంత్ చారి, సంజీవరెడ్డి, సీనియర్ నాయకులు నాగేష్ గౌడ్, బీజేవైఎం మండల అధ్యక్షుడు రాజేష్, మండల కార్యదర్శి నర్సింలు, శక్తి కేంద్రం ఇంచార్జ్ శ్రీకాంత్, బూత్ అధ్యక్షులు శ్రీనివాస్, బిజెపి నాయకులు యాదగిరి గౌడ్, శ్యామ్ గౌడ్, పంబాల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ మండపాలకు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలి సీఐ వెంకట్ రెడ్డి

డీజేలకు అనుమతి లేదు రాత్రి 10 గంటల తర్వాత లౌడ్ స్పీకర్ల వాడరాదు

మండపాల వద్ద సిసి కెమెరాలు ఏర్పాటు చెయ్యాలి




**కంగ్టి ఆగస్టు 22(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా కంగ్టి సీఐ వెంకట్ రెడ్డి శుక్రవారం నిర్వహించిన వేలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... కంగ్టి, సిర్గాపూర్, కల్హేర్ మండల కేంద్రం, పరిధిలోని గ్రామాలల్లో గణేష్ మండపాల ఏర్పాటుకు నిర్వాహకులు అనుమతులు తప్పక తీసుకోవాలని సీఐ వెంకట్ రెడ్డి తెలిపారు. వినాయక చవితి పండుగ సందర్భంగా గణపతి మండప నిర్వాహకులకు తప్పకుండా సూచనలు వినాయక చవితి పండుగను పురస్కరించుకొని గణపతి విగ్రహాలను, మండపాలను ఏర్పాటు చేసే నిర్వాహకులు తప్పనిసరిగా ప్రభుత్వ నిబంధనలను పాటించాలని, నిర్వాహకులు తప్పనిసరిగా హెటిటిపిఎస్ ://పోలీస్ పోర్టల్. టీఎస్ పోలీస్.జీఓవి.ఇన్/ఇండెక్స్. హెచ్ టీఎం ద్వారా పర్మిషన్ కోసం ఆన్లైన్లో దరఖాస్తు చేసుకొని అనుమతి పొందాలని అన్నారు. విద్యుత్ వినియోగానికి సంబందించిన విద్యుత్ శాఖఅనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి. డిజేలకు అనుమతి లేదు. రాత్రి 10 గంటల తర్వాత మైకులు/లౌడ్ స్పీకర్లు వాడరాదు. మండపాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి. ట్రాఫిక్ కు ఆటంకం లేకుండా ప్రత్యేక పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేయ్యాలి. భక్తుల గైడ్, పాయింట్ బుక్ తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలి. మండప కమిటీ సభ్యుల పూర్తి వివరాలు పేరు, తండ్రి పేరు, చిరునామా, ఫోన్ నెంబర్ నమోదు చేసి, కమిటీ అధ్యక్షుడు, కన్వీనర్, సెక్రటరీ ఎవరో స్పష్టంగా పేర్కొనాలి. పోలీస్ స్టేషన్ నుండి ఇచ్చిన అనుమతి కాపీని మండపంలో కనబడేలా ప్రదర్శించాలి అనుమానాస్పద వ్యక్తులు (లేదా) కదలికలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలి. విగ్రహ నిమజ్జనం కోసం ప్రభుత్వం, గ్రామపంచాయతీ మరియు పోలీస్ శాఖ సూచించిన అధికారిక నిమజ్జన స్థలాలను మాత్రమే వినియోగించుకోవాలని సీఐ వెంకట్ రెడ్డి అన్నారు.

# నిబంధనలు తప్పనిసరి పాటించాలి

- అన్ లైన్ అనుమతి తీసుకోవాలి
- డీజే వినియోగం పూర్తిగా నిషేధం
- పోలీసుల అనుమతితో నవరాత్రుల నిర్వహణ
- ఎస్ఐ కృష్ణారెడ్డి




**జగదేవపూర్: ఆగష్టు 22(ప్రజాజ్యోతి)** ఊరురా వినాయక చవితి సందడి ప్రారంభమైంది. మండపాల ఏర్పాట్లలో ఉత్సవ కమిటీ నిర్వాహకులు నిమగ్నమయ్యారు. వివిధ రూపాల్లో గణనాథుడి విగ్రహాలను కొలువుదీర్చేందుకు బుకింగ్ లు చేసుకొని సిద్ధమవుతున్నారు. దీంతో అధికారులు సైతం మండపాల ఏర్పాటుపై నియమా నిబంధనలు పాటించాల్సిందేనని చెబుతున్నారు. ఊరూరా అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి సూచనలు సలహాలిస్తున్నారు. ఆన్ లైన్ వెబ్సైట్ లో పొందిన అనుమతి పత్రాన్ని తప్పనిసరిగా భద్రపరచుకో వాలంటున్నారు. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరిస్తున్నారు. వినాయక విగ్రహాల వద్ద నిమజ్జన కార్యక్రమంలో డీజేలను నిషేధిస్తున్నామని పోలీసులు పేర్కొంటున్నారు. ఇవి తప్పనిసరిగా పాటించాలి - వినాయక చవితి నేపథ్యంలో ఉత్సవ కమిటీ నిర్వాహకులు కచ్చితంగా పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలి ఎన్ని రోజులు పెడుతున్నారు. ఎన్ని రోజుల్లో నిమజ్జనం చేస్తున్నారు. అనే అంశాలను ఆన్ లైన్లో పొందుపరచుకోవాలి.- గణేష్ మండపాలను ఏర్పాటుకు ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా చూడాలి. మండపాల ఏర్పాటు చేసే స్థలం కోసం సంబంధిత శాఖల వారితో అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలి.- విద్యుత్ శాఖ అనుమతితో కనెక్షన్ తీసుకోవాల్సి ఉంటుంది. షార్ట్ సర్క్యూట్ జరగకుండా మంచి నాణ్యమైన వైరు ఉపయోగించాలి.- మండపాల నిర్వాహకులు మండపాల కమిటీకి సంబంధించిన వివరాలు బాధ్యత వహించే వారి వివరాలు ఫోన్ నెంబర్లను పోలీసులకు అందించాలి.- వృద్ధులు, చదువుకునే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా శబ్ద కాలుష్యం లేకుండా స్పీకర్లను ఏర్పాటు చేసుకోవాలి. - సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లను వినియోగించాలి. మండపాలలో ఎట్టి పరిస్థితుల్లోనూ డీజేలను ఏర్పాటు చేయకూడదు. - మండపాల్లో మంటలు చెలరేగితే ఆర్పేందుకు ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా సమీపంలో రెండు బకెట్ల నీళ్లు, ఇసుక ఏర్పాటు చేసుకోవాలి. - మండపాల వద్ద మద్యం తాగడం పేకాట ఆడడం లక్కీ డ్రాలు నిర్వహించడం అసభ్యకర నృత్యాలతో ప్రదర్శనలు చేయడం అన్యమతస్తులను కించపరిచేలా ప్రసంగాలు చేయడం పూర్తిగా నిషేధం. - విధిగా పాయింట్ బుక్ ఏర్పాటు చేసుకోవాలి. పోలీస్ అధికారులు నిత్యం తనిఖీలు చేసినప్పుడు అందులో సమయము రాసి సంతకం చేసి వెళ్తారు. - మండపాలలో ఏదైనా అనుమానాస్పదంగా బ్యాగులు ప్లాస్టిక్ సంచులు వస్తువులు లేదా వ్యక్తులు కనిపిస్తే తక్షణమే డయల్ 100 కానీ లేదా స్థానిక పోలీసులకు జిల్లా కంట్రోల్ రూమ్ నెంబర్ కు సమాచారం అందించాలి.



## గణేష్ మండపాలు సూచనలు ప్రకారం నడవాలి

ఎస్సై మహేష్




**సిర్గాపూర్ ఆగస్టు 22(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ ఎస్సై మహేష్ సిర్గాపూర్ పోలీస్ స్టేషన్ లో శుక్రవారం నిర్వహించిన పత్రిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... ప్లాస్టర్ ఆఫ్ పారిస్ రసాయన విగ్రహాలను వాడరాదని, అవసరం ఉన్న మండపాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయ్యాలి, ప్రతి రాత్రి పగలు ఇద్దరు చొప్పున కావలి ఉండాలి, హై సౌండ్ సిస్టం డీజేలకు అనుమతి లేదని, కుల మతాలపై విద్వేష ప్రసంగాలు చేయ్యారాదని, నిమజ్జనాలు అధికారులు చూపిన ప్రాంతంలోనే చేయ్యాలని, రసాయన విగ్రహాలతో నదులు, చెరువులను కాలుష్య చేయ్యరాదని, కరెంటు డైరెక్ట్ కనెక్షన్లతో ప్రమాదాలని, విద్యుత్ శాఖ వారి అనుమతితోనే కలెక్షన్లు తీసుకోవాలన్నారు. సిర్గాపూర్ మండల కేంద్రం, మండల పరిధిలో వారికీ సందేహాలుంటే పోలీసులకు ఫోన్ చేసి తెలుసుకోవాలని ఎస్సై మహేష్ పరిధిలో గణేష్ మండపాలు ఏర్పాటు చేసుకునే నిర్వాహకులు ప్రభుత్వం, పోలీసు వారు చేసిన సూచనలు ప్రకారం నడచు కోవాలని ఎస్సై మహేష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు సూచించిన సూచన ప్రకారం ప్లాస్టర్ ఆఫ్ పారిస్ మరియు రసాయనిక విగ్రహాలను ప్రతిష్ట చేయ్యారాదని అన్నారు. మట్టి గణపతిలను ప్రతిష్టించాలని సూచించారు. మండపాలకు అక్రమంగా విద్యుత్ కనెక్షన్లు తీసుకోరాదని, అనుమతితో తీసుకోవాలని తెలిపారు. హై సౌండ్ సిస్టం కానీ డీజేలు కానీ వాడరాదని వాటిని నిషేధించడం జరిగిందన్నారు. రోడ్లకు అడ్డంగా కాకుండా స్కూల్ బస్సులకు దారులు ఇవ్వాలన్నారు. గణేష్ మండపాల వద్ద రాత్రి, పగలు ఇద్దరిద్దరూ వాకులు కాపల ఉండాలని తెలిపారు. గణేష్ మంటపాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. కుల మతలపై విద్వేష సంఘాలు చేయవద్దన్నారు. ప్రతి మండప నిర్మాణానికి ఆన్లైన్లో పోలీస్ స్టేషన్ నుంచి అనుమతులు పొందాలన్నారు. పోలీసులు నిర్ణయించిన చెరువులు, ప్రాంతాల్లో మాత్రమే నిమజ్జన కార్యక్రమం చేపట్టాలన్నారు. నదులను, చెరులను కాలుష్యం చేయ్యరాదన్నారు. చెత్త చెదారం లేకుండా పరిసరాలు పరి శుభ్రంగా ఉండాలన్నారు. మండపాల వద్ద ట్రాఫిక్కు అంతరాయం, ఇబ్బందులు లేకుండా వాలింటార్లను నియమించుకోవాలన్నారు. 24/7 ఎల్లప్పుడూ తక్షణ సాయం కోసం స్థానిక పోలీసులకు (లేదా) డయల్ 100కు ఫోన్ చేయ్యాలని ఎస్సై మహేష్ సూచించారు.

## పాము కాటుకి, పాడి "ఆవు" మృతి



**కోహెడ, ఆగస్టు 22 (ప్రజా జ్యోతి)** పాము కాటుకి, పాడి "ఆవు" మృతి చెందిన ఘటన కోహెడ మండలంలో శుక్రవారం చోటుచేసుకుంది. రైతు బస్వాపూర్ గ్రామానికి చెందిన పాడి రైతు గుమ్మడి రేణుక కథనం మేరకు, రోజూలాగే.. తన వ్యవసాయ పొలం వద్దే పాడి ఆవును ఉంచారు. ఈ నేపథ్యంలో.. మేత కొరకై అవును గడ్డి చేనులో వదిలి వెళ్లగా.., కింద పడి ఉన్న ఆవును గమనించి, సంబంధిత పశువుల వైద్యాధికారికి సమాచారం అందించనట్లు తెలిపారు. ఘటన స్థలంలో.. ఉన్న ఆవు పై, పాము కాట్లను వైద్యాధికారి గుర్తించారు. ఆకస్మాత్తుగా పాడి ఆవు మృతి చెందడంతో.. సుమారు రూ. 80 వేయిల నష్టం వాటిల్లిందని, బాధిత రైతు కుటుంబ సభ్యులు కంటతడి పెడుతున్నారు. తమను ప్రభుత్వం ఆదుకోవాలని రైతు కోరుతున్నారు.

# కెసిఆర్, హరీష్ రావుల చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు

**హరీష్ రావు కృషి ఫలించింది చిన్నకోడూరు ప్రజా జ్యోతి ఆగస్టు 22** చిన్నకోడూరు మండల కేంద్రం లో రైల్వే స్టేషన్ మంజూరు పట్ల ఈ రోజు మండల కేంద్రం లో మాజీ ముఖ్య మంత్రివర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు, మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన పార్టీ రాష్ట్ర కార్యదర్శి వేలేటి రాధకృష్ణ శర్మ, మండల పార్టీ అధ్యక్షులు కాముని శ్రీనివాస్, మండల నాయకులు హరీష్ రావు కృషి వల్ల చిన్నకోడూరు కు రైల్వే స్టేషన్ మంజూరు కావడం చాలా సంతోషం అని నిన్న రైల్వే స్టేషన్ ఏర్పాటు కు నిర్ణయం తీసుకున్నట్లు కేంద్ర మంత్రి బిఆర్ ఎస్ పార్టీ ఎంపీ లకు ఉత్తరం వ్రాసిన కేంద్ర రైల్వే శాఖ మంత్రిగారు హరీష్ రావు కోరిక మేరకు గతం లో కేంద్ర మంత్రిని కల్సిన బి ఆర్ ఎస్ ఎంపీ లు రైల్వే స్టేషన్ ఏర్పాటు కు నిర్ణయం తీసుకున్నట్లు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విన్ వైష్ణవ్ బిఆర్ఎస్ పార్టీ ఎంపీ వద్ది రాజు రవిచంద్ర ఉత్తరం వ్రాసారు.. ఇటీవలె మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు సూచన మేరకు కేంద్ర మంత్రి ని బి ఆర్ ఎస్ ఎంపీ ల బృందం కలసి కొత్తపల్లి మనోహరబాద్ రైల్వే లైన్ లో భాగంగా సిద్దిపేట వరకు రైలు ప్రారంభం అయింది.. సిరిసిల్ల వరకు రైల్వే లైన్ ముమ్మరంగ సాగుతుందని ఈ నేపథ్యంలో చిన్నకోడూరు మండల కేంద్రం లో వాణిజ్య వ్యాపారాలు.. ఇతర జిల్లాలకు రాకపోకలు ఉంటాయని చిన్నకోడూరు లో రైల్వే స్టేషన్ ఏర్పాటు చేయాలని హరీష్ రావు గారి కోరిక మేరకు ఈ మేరకు గురువారం బి ఆర్ ఎస్ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర చిన్నకోడూరు లో రైల్వే స్టేషన్ మంజురు చేస్తూనట్లు నిర్ణయం తీసుకున్నట్టు ఉత్తరం వ్రాసారు. హరీష్ రావు చిన్నకోడూరు లో స్టేషన్ ఏర్పాటు చేస్తా అనే కోరిక కృషి ఫలించింది అని నిన్న రైల్వే ట్రయిల్ రన్ సక్సెస్ కావడం.. నేడు రైల్వే స్టేషన్ మంజూరు కు నిర్ణయం తీసుకోవం పట్ల చాలా సంతోష దాయకం అని అన్నారు.అదేవిదంగా రైల్వే లైన్ కు, రైల్వే స్టేషన్ కు ప్రభుత్వనికి స్థలం ఇచ్చిన భూయజమానులకు కృతజ్ఞతలు,ధన్యవాదములు తెలుపుతున్నాము అని అన్నారు. కార్యక్రమం లో మాజీ సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు కాముని ఉమేష్ చంద్ర,సొసైటీ చైర్మన్ లు కనకరాజు, ఎంపీటీసీ ల ఫోరం అధ్యక్షులు ఇట్టబోయిన శ్రీనివాస్ పార్టీ నాయకులు అబ్బి రెడ్డి, భూమిరెడ్డి, జంగిటి శ్రీనివాస్, మెడికాయల వెంకటేశం, కొండం రవీందర్, కాల్వ ఎల్లయ్య, సదక్, సూరగోని రవి, దుర్గరెడ్డి, రాజిరెడ్డి, వైకుంఠం, మధుసూదన్ రెడ్డి, అధ్యక్షులు గుజ్జ రాజు, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి భానుచందర్, మండల ప్రధాన కార్యదర్శి మన్నే ఆనంద్, యువ నాయకులు మిట్టపల్లి సుధాకర్, కొలను రఘు వర్మ, మిట్టపల్లి గణేష్, పేసారు భాస్కర్, ఏ.రాజయ్య,జానకి చందు, గొల్లపల్లి రాజశేఖర్ రెడ్డి, గ్రామస్తులు పలువురు పాల్గొన్నారు.



# డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

**రూరల్ సిఐ శ్రీనివాస్**

**నంగునూరు (ప్రజా జ్యోతి )** నంగునూరు మండలంలో డ్రగ్స్ రహిత సమాజం మనందరి బాధ్యత అని సిద్దిపేట రూరల్ సీఐ శ్రీనివాస్ అన్నారు. పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం తెలంగాణను మరియు డ్రగ్స్ ఫ్రీ జిల్లాగా మార్చే కార్యక్రమంలో భాగంగా యువతలో డ్రగ్స్ మహమ్మారిపై అవగాహన కల్పించేందుకు గ్రామాలలో గ్రామీణ యువతలో అవగాహన కోసం యాంటీ-డ్రగ్స్ అవగాహన క్రికెట్, వాలీబాల్ టోర్నమెంట్"ను నిర్వహించడం జరుగుతుందన్నారు. రాజగోపాల్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలో 24 క్రికెట్ టీమ్స్, 10 వాలీబాల్ టీమ్స్ ఏర్పాటు చేసి ము డ్రాయి గ్రామంలో టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుంది. డ్రగ్స్ మూలంగా సమాజంలో జరుగుతున్న దుష్పరిణామాలను వివరిస్తూ మాధకద్రవ్యాల లను తరిమి కొట్టడానికి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని,యువత కూడా మాధకద్రవ్యాలకు దూరంగా ఉంటూ మాధకద్రవ్యాల నిర్మూలనలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని యువతకు పిలుపునిచ్చారు. యాంటి డ్రగ్ సోల్జర్ "యాప్ ను పోలీస్ శాఖ విడుదల చేసిన క్యూ ఆర్ కోడ్ ద్వారా డౌన్లోడ్ చేసుకోవాలని, యువత తాము డ్రగ్స్ తీసుకోవద్దని ఎవరైనా తీసుకున్నట్లు తెలిస్తే ప డయల్ 100 లేదా టోల్ ఫ్రీ నెంబర్ 1908 ఫోన్ చేసి సమాచారం అందించాలని సూచించారు.యువత డ్రగ్స్ కి దూరంగా ఉండాలని, డ్రగ్స్ సంబందించిన సమాచారాన్ని తెలంగాణ స్టేట్ యాంటీ నార్కొటిక్ బ్యూరో నెంబర్ 8712671111 పోన్ ద్వారా తెలియజేయాలని కోరారు. మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ నేను మాదక ద్రవ్యాల పై జరుగుతున్న పోరాటంలో క్రియాశీల భాగస్వామిని అవుతానని, నేను డ్రగ్స్ రహిత జీవన శైలిని అనుసరిస్తూ, నాతోపాటు ఏ ఒక్కరూ డ్రగ్స్ బారిన పడకుండా ఉండడానికి కృషి చేస్తానని, డ్రగ్స్ అమ్మకము, కొనుగోలు మరియు అక్రమ రవాణా చేసే వ్యక్తుల సమాచారాన్ని సంబంధిత అధికారులకు తెలియజేస్తానని, నేను డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా సాగుతున్న తెలంగాణ ప్రభుత్వ సంకల్పంలో భాగస్వామిని అవుతాననిప్రతిజ్ఞచేయుచున్నాను. ఈ కార్యక్రమంలో రాజగోపాలపేట ఎస్ఐ వివేక్, వివిధ గ్రామాల క్రీడాకారులు, పోలీస్ సిబ్బంది గ్రామాల యువకులు పాల్గొన్నారు



## ఇప్పలగూడెంలో పథకాల జాతర



**మర్కూక్ ఆగస్టు 22(ప్రజాజ్యోతి )** ప్రభుత్వ పథకాల పనుల జాతర కార్యక్రమం ఉత్సవాలను శుక్రవారం అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి ప్రారంభించారు. స్థానిక పాఠశాలలో అంగన్ వాడి భవనానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎన్నో సంక్షేమాలను తీసుకురావడం జరిగిందన్నారు. ప్రతి ఇంటికి ప్రభుత్వ పథకాలు అందాలనే లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారన్నారు. పేదలకు ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు ఫ్రీ బస్సు, రైతు భరోసా, ఉచిత కరెంటు, సబ్సిడీపై గ్యాస్ తదితర పథకాలను ప్రజలకు అందించడం జరుగుతుందన్నారు. గ్రామంలో పారిశుద్ధ్య నిర్మూలనకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు టీచర్ల గ్రామ అధికారులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రభుత్వంలో పనుల జాతర

**- మాజీ సర్పంచ్ భానుప్రకాష్ రావు**



**జగదేవపూర్: ఆగష్టు 22(ప్రజాజ్యోతి)** పంచాయత్ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో "పనుల జాతర" లో భాగంగా తీగుల్ గ్రామంలో శ్రీనివాస్ కుంట కట్టకు కమ్యూనిటీ చెట్ల పెంపకంలో ఈత చెట్లను ఉపాధి హామీ కూలీలతో నాటే కార్యక్రమాన్ని తీగుల్ తాజా మాజీ సర్పంచ్ కప్పర భాను ప్రకాశ్ రావు ప్రారంభించడం జరిగింది .కప్పరభాను ప్రకాశ రావు, పంచాయతీ కార్యదర్శి నరేందర్, ఫిల్డ్ అసిస్టెంట్ పార్వతీ కలిసి అనంతరం ఉపాధి హామీ ఎక్కువ పనీ దినాలు చేసిన మ్యాకల ఉప్పలమ్మ యెర్రబోయిన రజితలను శాలువాలతో సన్మానించడం జరిగింది. ఈకార్యక్రమంలో మాజి సర్పంచ్ భిక్షపతి గౌడ్ ఉపాధి హామీ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## నూతనగ్రామపంచాయతీకి నిధులు మంజూరు



**చిన్నకోడూరు ప్రజా జ్యోతి ఆగస్టు 22** చిన్నకోడూరు మండలం ఎల్లమ్మ జాలు గ్రామానికి గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేపించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు కృతజ్ఞతలు తెలుపుతూ, కెసిఆర్ గారి, హరీష్ రావు గారి చిత్ర పటాలకు పాలాభిషేకం నిర్వహించిన బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు...ఈ కార్యక్రమం పార్టీ సీనియర్ నాయకులు భూం రెడ్డి, మాజీ సర్పంచ్ బాలయ్య, గ్రామస్తులు, ముదిరాజ్ సంఘం పెద్దలు, ప్యాక్స్ చైర్మన్ కనకరాజు, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్, కొండం రవీందర్ రెడ్డి, మెడికాయల వెంకటేశం, జంగిటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు...

# రాష్ట్ర ప్రభుత్వం బైండ్ల కులస్తులకు గుర్తింపు పత్రాలను అందజేయాలి

మండల అధ్యక్షుడు బైండ్ల పరుశరాములు

**తొగుట ఆగస్టు 22( ప్రజా జ్యోతి ):** తొగుట మండలంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ శ్రీకాంత్ కు బైండ్ల కులస్తులతో కలిసి వినతి అందజేశారు. ఈ సందర్భంగా బైండ్ల పరుశరాములు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవతో బైండ్ల కులస్తులకు కుల ధ్రువీకరణ పత్రాలను అందజేసి గుర్తింపును ఇవ్వాలని కోరారు. తాత ముత్తాతలనాటి నుండి గ్రామదేవతలకు సేవలు చేస్తూ జీవనం కొనసాగిస్తున్నామని తమను ప్రభుత్వం గుర్తించాలన్నారు. సంవత్సరాలు గడుస్తున్నా అదే కులవృత్తిని నమ్ముకుని జీవనాన్ని కొనసాగిస్తున్నామని ప్రభుత్వం తమను ఆదుకోవాలని అన్నారు. తమకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అందేలా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రవీందర్, సభ్యులు మురళి, జనార్దన్, ఆనందం, నాగరాజు, రామస్వామి, పరశురాములు తదితరులు పాల్గొన్నారు.




# వజ్ర ఆభరణాలపై25 తగ్గింపు

ఈ నెల22నుండి25వరకు అందుబాటులో

**సిద్దిపేట ( ప్రజా జ్యోతి)** సిద్దిపేట లో నూతనంగా ఆర్టీ ఫ్రీ షో బ్రాండెడ్ జ్యూవెల్లరి ని విశిష్ట ఆభరణాలను సిద్దిపేట మున్సిపల్ చైర్మన్ కడవేర్గ్ మంజుల,తెలంగాణ2025 మిస్ఇండియా ఆర్టీ తుమ్మల తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్టి ఫ్రీ పోలో ప్రతేక ఆకర్షణలుగా మలబార్ గోల్డ్ డైమండ్స్ వారి బ్రాండుల సమాహారం పైన్ ధ్రువీకరించిన వజ్రాభరణాలు, వివాహాలకు పార్టీ సంబరాల కోసం,ఎంతో ఉపయోగకరమని ఈ ప్రదర్శన సిద్దిపేట లో 22 ఆగష్టు నుండి ఆగష్టు, 25 వరకు అందుబాటులో ఉండన్నారు. ఈఆసోఫ్రీ షో సందరంగా ప్రతి కొనుగోలు పై ప్రతేక ఆఫర్లను పొందండి. రతాభరణాలు, అన్ కట్ వజ్రాభరణాల చార్జీలపై 25% వరకు తగ్గింపు పొందగలరని. మలబార్ గోల్డ్ డైమండ్స్ నిబద్ధతలో భాగంగా,తమ వినియోగదారులకు 13 నాయమైన వాగ్దానాలను అందిస్తుందని తెలిపారు.. ఇట్టి అవకాశాన్ని సిద్దిపేట ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ షరిక్ షరాఫ్, మేనేజర్ వజీత్ ,మార్కెటింగ్ మేనేజర్ శివ సిబ్బంది పాల్గొన్నారు



# చెరువులో చేపలు మృత్యువాత

– వరదరాజ్ పల్లిలో ఘటన


**తొగుట ఆగస్టు 22 =ప్రజా జ్యోతి):** కలుషిత నీటితో చేపలు మృత్యువాత పడిన సంఘటన మండలంలోని వర్దరాజుపల్లిలో గురువారం చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం..గతంలో గ్రామస్తులు వ్యతిరేకత వ్యక్తం చేసిన మున్సిపల్ అధికారులు పట్టించుకోకుండా గ్రామ శివారులోని గుట్టల మధ్యన సిద్దిపేట పట్టణ మున్సినపాలిటీ చెత్తయార్డు ఏర్పాటు చేశారు. అయితే అప్పటి నుంచి చెత్తతో పాటు పట్టణంలోని ఆస్పత్రుల నుంచి డిస్పోజల్స్‌ను సైతం పడేస్తున్నారు. దీంతో ఈ ప్రాంతం నుంచి దుర్వాసనతో పాటు రసాయనాలు, విషవాయువులు వెలువడడంతో పొలాల్లో పనిచేయలేని పరిస్థితి నెలకొందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తంచేశారు. ప్రతి ఏటా వర్షాకాలంలో భారీ వర్షాలకు కలుషితమైన నీరంతా సమీపంలోని గుట్టకాడి కుంట, దమ్మాయిచెరువు, కాసాయికుంట, పిండే చెరువుల్లోకి చేరుతోంది. దీంతో చెరువుల్లోని నీళ్ల కాలుష్యం చెంది చేపలు మృత్యువాత పడుతున్నాయని మత్స్యకారులు లబోదిబోమంటున్నారు. కొంతకాలంగా మృత్యువాత పడుతున్న చేపల సంఖ్య పెరిగిపోవడంతో తాము ఉపాధి కోల్పోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి డంప్ యార్డును ఇతర ప్రాంతానికి తరలించాలని గ్రామస్తులతో పాటు మత్స్యకారులు కోరుతున్నారు.



# రామకోటి రామరాజు రామభక్తికి మెచ్చి

ప్రముఖ కవి తాటి కిషన్ అపురూప కావ్యాన్ని అందించారు

**గజ్వేల్ ఆగస్టు 22 ప్రజా జ్యోతి** రామకోటి రామరాజు రామ నామమే ప్రాణమని తెలుగురాష్ట్రాల్లో గత 26 సంవత్సరాల నుండి నిర్విరామంగా చేస్తున్న రామభక్తి అమోఘం అని సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణాన్నికి చెందిన ప్రముఖ కవి, రచయిత అయిన తాటి కిషన్ గారు రామకోటి రామరాజు రామభక్తి కావ్య రూపకంగా తన కలంతో రచించి శుక్రవారం నాడు సన్మానించి అందించిన అపురూప కావ్యం.



**రామ నామమే అతని జీవన యానము**

1. నొసట తిలకం దిద్ది కలియుగ రాముడవు హృదయాంతరాలలో పూజ ఆమోదుడవు కాషాయము వేసి కారుణ్య మూర్తుండవు ఏమి ఆశించని నిర్మల యుద్ధ యోధుడవు2. ఉచ్ఛ్వాస, నిచ్ఛ్వాస రామనామము నీది ప్రతి కార్యమందున పరిత్యాగ భోదివి అణువణువు నీలో "రామ" అంటున్నది తణువంత నీది తాండవమై మోగుతున్నది3. పేదరికము ఎంతగా పీడించి వేధించిన రామ పథము ఎప్పుడు వీడ లేదు కంచర్ల గోపన్న మారు రూపము నీవు వంశ నామము మార్చి వెలిగావు రామదాసుగా4. ఏ పూర్వ సుకృతమో "రామా " అని పిలిచావు ఏ జన్మ ఫలితమో రామ బాట నడిచావు నిను కన్న మాత పిత ధన్యులయ్యారు స్వర్గ మందున నిను చూసి తెగ మురిసేరు5. తెలంగాణ చుట్టూర ఆధ్యాత్మిక పరిమళానివి మనసు సుఖ సౌఖ్యాల విత్త ప్రధాతవు బ్రతుకు అర్థ మెరిగిన బహు ముఖ ప్రజ్ఞడవు మానవ జన్మ మర్మము విప్పే యోజ్ఞడవు ఆర్ధ కవి, వాగ్గేయ కారుడు తాటి కిషన్

# డెంగ్యూ జ్వరంతో వ్యక్తి మృతి

– తిమ్మాపూర్ లో ఘటన

– బిఆర్ఎస్ నేత ప్రతాప్ రెడ్డి పరామర్శ



**జగదేవపూర్: ఆగష్టు 22(ప్రజాజ్యోతి)** డెంగ్యూ జ్వరంతో సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండలం తిమ్మాపూర్‌లో చోటుచేసుకుంది. శుక్రవారం కుటుంబీకులు, స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. తిమ్మాపూర్ గ్రామానికి చెందిన కొంత మహేష్ (32) గ్రామంలో వ్యవసాయ పనులు చేసుకుంటూ రావడంతో గ్రామంలోని ఓ ప్రైవేట్ క్లినిక్‌లో చికిత్స తీవ్రత తగ్గకపోవడంతో మెరుగైన చికిత్స కోసం కుటుంబీకులు సికింద్రాబాద్‌లోని యశోద హాస్పిటల్‌లో వారం రోజుల క్రితం చేర్చారు. యశోద ఆసుపత్రి వైద్యులు మహేష్ రక్త నమూనాలను యశోదలో చికిత్స పొందుతూ గురువారం సాయంత్రం మహేష్ తెలిపారు. శుక్రవారం స్వగ్రామమైన తిమ్మాపూర్‌లో మహేష్ అంత్యక్రియలను నిర్వహించారు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. వంటేరు ప్రతాప్ రెడ్డి పరామర్శ తిమ్మాపూర్ గ్రామానికి చెందిన కొంత మహేష్ డెంగ్యూ వ్యాధితో గజ్వేల్ నియోజకవర్గ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి శుక్రవారం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతుడు బీఆర్ఎస్ పార్టీలో క్రియాశీలక కార్యకర్తగా పనిచేశాడని, మహేష్ మృతికి పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు.

# పనుల జాతర ప్రారంభం

**తొగుట ఆగస్టు22 (ప్రజా జ్యోతి):** తొగుట మండలం తుక్కాపూర్ గ్రామం ఉపాధి హామీ పనుల జాతరలో భాగంగా ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకుంటున్న లబ్ధిదారు మూడికే ఎల్లవ్వ ఇంటి వద్ద ఇంకుడు గుంతను టిఏ కొండల్ రెడ్డి గ్రామ సెక్రటరీ నరసింగరావుతో కలిసి భూమి పూజ చేసిన తుక్కాపూర్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు లింగాల కృష్ణ తుక్కాపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బర్రెంకల స్వామి ముదిరాజ్. అనంతరం గ్రామంలో వంద రోజుల ఉపాధి హామీ పనిచేసిన నక్క బాలలక్ష్మి గారిని, అలాగే గ్రామపంచాయతీ సిబ్బంది లింగాల రాజయ్య. బర్రెంకల ప్రభాకర్. లింగాల సాలయ్య. లింగాల స్వామి. బర్రెంకల ఎల్లయ్య. సిద్దిపేట యాదయ్య. లింగాల కనకవ్వ ల ను. శాలువాలతో సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా తుక్కాపూర్ కాంగ్రెస్ అధ్యక్షులు బర్రెంకల స్వామి ముదిరాజ్ మాట్లాడుతూ. గ్రామంలో నూతనంగా నిర్మించుకుంటున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఉపాధి హామీ పథకం ద్వారా ఇంకుడు



గుంతలను నిర్మించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ నరసింగరావు , ఫీల్డ్ అసిస్టెంట్ దూలం యాదగిరి గౌడ్, తుక్కాపూర్ గ్రామ కారోబార్ ఊళ్లేంగుల యాదగిరి ముదిరాజ్, బర్రెంకల రవి బర్రెంకల మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు, సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించాలి

ప్రజల రక్షణ ధ్యేయంగా విధులు నిర్వహించి ప్రజల మన్ననలు పొందాలి

ఆన్లైన్ గేమ్స్, బెట్టింగ్ వాటిపై నిఘా పెంచాలి

విజబుల్ పోలీసింగ్ పై దృష్టి సారించాలి

సీసీ కెమెరాలు ఏర్పాటుకు సహకరించాలి

సిద్దిపేట జిల్లా పోలీస్ కమిషనర్ అనురాధ



**హుస్నాబాద్, ఆగస్టు 22 (ప్రజా జ్యోతి):** అధికారులు, సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించాలని సిద్దిపేట జిల్లా పోలీస్ కమిషనర్ అనురాధ అన్నారు. వార్షిక తనిఖీల్లో భాగంగా శు క్రవారం హుస్నాబాద్ పోలీస్ స్టేషన్, సర్కిల్ కార్యాలయాన్ని సందర్శించారు. పోలీస్ స్టేషన్ చుట్టూ పరిసర ప్రాంతాలను, మరియు సీజ్ చేసిన వాహనాలను, రిసెప్షన్ రికార్డ్, రైటర్ రూమ్ పరిశీలించారు. సిబ్బంది యొక్క కిట్ ఆర్టికల్ ను పరిశీలించారు, పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాలలో, పట్టణంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రణాళికలు తయారు చేయాలన్నారు. గ్రామాలలో పట్టణాలలో సీసీ కెమెరాలు ఏర్పాటుకు ప్రజలు ప్రజాప్రతినిధులు వ్యాపారస్తులు పోలీస్ శాఖకు సహకరించాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ లో వివిధ కేసులలో ఉన్న వాహనాల యొక్క అడ్రస్ తెలుసుకుని సంబంధిత యజమానులకు త్వరగా అప్పగించాలని సంబంధిత ఎస్ఐకి సూచించారు. అధికారులు సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించాలన్నారు. గ్రామాలకు కేటాయించిన వీపిఓలు గ్రామాలను తరచుగా సందర్శించి ప్రజలతో స్నేహపూర్వకమైన సంబంధాలు కొనసాగించాలని అన్నారు. వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా బీపీఓలు సంబంధిత వినాయకుల నిమజ్జన కార్యక్రమము పూర్తయింతవరకు తరచుగా గ్రామాలను సందర్శించాలని తెలిపారు. ప్రజల రక్షణ ధ్యేయంగా విధులు నిర్వహించి ప్రజల మన్ననలు పొందాలన్నారు. ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి సాధ్యమైనంత త్వరగా వారి సమస్యలు పరిష్కరించాలి అన్నారు. ఆన్లైన్ గేమ్స్, ఆన్లైన్ బెట్టింగ్ వాటిపై నిఘా పెంచాలని తెలిపారు. ఇసుక, జూదం, పిడిఎస్ రైస్, అక్రమ రవాణా జరగకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు కేసులు నమోదు చేయాలన్నారు. పోలీస్ స్టేషన్ రికార్డ్స్, సిడి ఫైల్స్, తనిఖీ చేశారు ప్రతి రికార్డ్ అప్డేట్ ఉండాలని అధికారులకు సిబ్బందికి సూచించారు. హుస్నాబాద్ పోలీస్ స్టేషన్ లో రికార్డ్స్ సిసిటిఎన్ఎస్ డాటా అప్డేట్ ఉన్నందున అధికారులను సిబ్బందిని అభినందించారు. పోలీస్ సిబ్బంది యొక్క సమస్యలు అడిగి తెలుసుకుని ఏవైనా సమస్యలు ఉంటేనే వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. పోలీస్ అధికారులు సిబ్బంది క్రమశిక్షణతో ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి నీతి నిజాయితీగా విధులు నిర్వహించి మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. విలేజ్ పోలీస్ ఆఫీసర్ కేటాయించిన గ్రామాలకు కేటాయించిన వార్డులకు తరచుగా సందర్శిస్తూ ఇన్ఫర్మేషన్ వ్యవస్థను మెరుగుపరుచుకోవాలని అన్నారు. విజబుల్ పోలీసింగ్ పై దృష్టి సారించాలని ఉదయం సాయంత్రం విసేబుల్ పోలీసింగ్ విధులు నిర్వహించాలని అధికారులకు సిబ్బందికి సూచించారు. సిబ్బంది విధి నిర్వహణతో పాటు ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవాలని సూచించారు. సమయం దొరికినప్పుడల్లా వాకింగ్ రన్నింగ్ యోగా చేస్తూ ఉండాలని తెలిపారు. ఆరోగ్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చు అని తెలిపారు. పాత నేరస్తులైన కేడీలు డీసీలు సస్పెక్ట్ లను తరచుగా తనిఖీలు చేయాలని సూచించారు. పాత నేరస్తులపై నిఘా ఉంచాలని తెలిపారు. డ్రగ్స్ దాని యొక్క ప్రభావం, సైబర్ నేరాలు తదితర అంశాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి తగు జాగ్రత్తలు చర్యలు తీసుకోవాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి అవసరమైన ప్రదేశాలలో బ్లాక్ స్పాట్స్ వద్ద ఆర్ అండ్ బి అధికారుల సమన్వయంతో స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం పోతారం ( ఎస్ ) గ్రామంలో సిసి కెమెరాలు దాతలు కాంగ్రెస్ నాయకులు పోతుగంటి బాలయ్య, బత్తిని సాయిలు, బొమ్మగాని రాజ్ కుమార్, బొమ్మగాని హరిబాబు, శ్రీనివాస్ సహకారంతో గ్రామంలో ఏర్పాటు చేసి జిల్లా సిపి ఆధ్వర్యంలో ప్రారంభించినారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా గ్రంధాలయం చైర్మన్ కేడలింగమూర్తి , హుస్నాబాద్ సీఐ శ్రీనివాస్, ఎస్ఐ లక్ష్మారెడ్డి, ఎస్బి ఇన్స్పెక్టర్ కిరణ్, ఐటీ సెల్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ గౌడ్, సిసిఆర్బి ఇన్స్పెక్టర్ రామకృష్ణ, కోర్టు మానిటర్ ఎస్ఐ గంగరాజు, ఎస్బి ఎస్ఐ మహేష్, బెజ్జంకి ఎస్ఐ అభిలాష్, ఏఎస్ఐలు మణెమ్మ, సుధాకర్, నజీబ్, సీసీ నితిన్ రెడ్డి, హెడ్ కానిస్టేబుళ్లు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గుగ్గిళ్ల గ్రామంలో ఉపాధి హామీ పనుల జాతర ప్రారంభం



**ప్రజాజ్యోతి బెజ్జంకి:** "పనుల జాతర" కార్యక్రమంలో భాగంగా మండలంలోని గుగ్గిళ్ల గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా "నాడెపు కంపోస్ట్ పిట్" కు శుక్రవారం రోజున భూమి పూజ చేసి ముగ్గు పోయడం జరిగింది. అనంతరం అధిక రోజులు పని చేసిన ఉపాధి హామీ కూలీలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి కొంపెల్లి వంశీధర్, క్షేత్ర సహాయకులు ర్యాకం రాజు, పంచాయితీ సిబ్బంది మూడెడ్ల శ్రీనివాస్, ర్యాకం భాస్కర్, ఉపాధి హామీ కూలీలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మహాసభలలో పాల్గొన్న సీపీఐ నాయకులు




**బెజ్జంకి ప్రజా జ్యోతి ఆగష్టు 22:** సీపీఐ పార్టీ తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలు మేడ్చల్ జిల్లాలోని గాజుల రామవరంలో జరుగుతున్న సందర్భంగా, బెజ్జంకి ప్రాంతం నుండి బోనగిరి రూపేష్, పోతిరెడ్డి వెంకటరెడ్డి, సంగెం మధు, శ్రీశైలం తదితరులు ప్రతినిధులుగా పాల్గొన్నారు.

## స్నేహపూర్వక వాతావరణంలో గణేష్ నవరాత్రులు నిర్వహించుకోవాలి

ఏఎస్ఐ శంకర్ రావు



**బెజ్జంకి ప్రజా జ్యోతి ఆగష్టు 22 :** పోలీసుల సలహాలు, సూచనలు పాటించి, శాంతి భద్రతలకు భంగం కలగకుండా ప్రశాంతమైన వాతావరణంలో, స్నేహపూర్వకంగా వినాయక నవరాత్రులు జరుపుకోవాలని ఏఎస్ఐ శంకర్ రావు సూచించారు. శుక్రవారం బెజ్జంకి పోలీస్ స్టేషన్ పరిధిలోని వినాయక మండపాలు ఏర్పాటు చేసుకునే నిర్వాహకులు, కార్యవర్గ సభ్యులతో నవరాత్రుల నిర్వహణ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వినాయకుడి మండపాలు ఏర్పాటు చేసేందుకు తప్పనిసరిగా ఆన్లైన్ ద్వారా అనుమతి తీసుకోవాలని తెలిపారు. రెండు బాక్స్ టైప్ లౌడ్ స్పీకర్లను మాత్రమే వాడాలని, రాత్రి 10 గం.నుంచి ఉ.6 వరకు వాటిని వినియోగించవద్దని తెలిపారు. విద్యుత్ కనెక్షన్ కోసం డీడీ అవసరమని, విద్యుత్ అధికారుల అనుమతి తప్పనిసరి అన్నారు. మండపాలతో రోడ్డు మొత్తం బ్లాక్ చేయొద్దని, కనీసం టూ వీలర్ వెళ్లేందుకైనా దారి ఇవ్వాలని, డీజే లకు అనుమతి లేదని, రాత్రి 10 గంటల తర్వాత మైక్ లు, సౌండ్ బాక్స్ లు ఆఫ్ చేయాలని, ఎలాంటి విద్యుత్ షాక్ తగలకుండా ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని, వర్షాన్ని దృష్టిలో ఉంచుకొని మండపాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఏదైనా అత్యవసర పరిస్థితి ఉంటే వెంటనే డయల్ 100 కు కాల్ చేసి తెలపాలని సూచించారు. మండపాల వద్ద నిర్వాహకులు తప్పకుండా ఒకరు ఉండాలని, పోలీస్ పెట్రోలింగ్ కూడా ముమ్మరం చేయడం జరుగుతుందన్నారు.

# హుస్నాబాద్ లో పండగ లా పనుల జాతర





**– 2025 కార్యక్రమం**

**హుస్నాబాద్ ను అన్ని రంగాల్లో ముందుంచుతాం**

**గౌరవెల్లి ప్రాజెక్ట్ పూర్తి చేసే బాధ్యత నాది**

**భూసేకరణ వేగవంతంగా పూర్తి చేస్తున్నాం**

**పనుల జాతర లో బాగంగా 13.24 కోట్ల అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం, శంకుస్థాపన**

**హుస్నాబాద్ అభివృద్ధి కార్యక్రమాలపై సుడిగాలి పర్యటన లో మంత్రి పొన్నం ప్రభాకర్**

**హుస్నాబాద్, ఆగస్టు 22 (ప్రజా జ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పనుల జాతర – 2025 కార్యక్రమంలో భాగంగా హుస్నాబాద్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవం, శంకుస్థాపనల కోసం నియోజకవర్గంలో మంత్రి పొన్నం ప్రభాకర్ సుడిగాలి పర్యటన చేశారు. హుస్నాబాద్ నియోజకవర్గంలోని హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం మల్లారంలో అంగన్వాడీ భవనానికి శంకుస్థాపన చేసి, వీర్లగడ్డ తండాలో గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. అనంతరం సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం కట్కూర్ లో అంగన్ వాడి భవనాన్ని, గొల్ల కుంట లో గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించి, అక్కన్నపేట మండల కేంద్రంలో అంగన్వాడీ భవనానికి శంకుస్థాపన చేశారు. అక్కన్నపేట మండల కేంద్రంలో యూరియా కేంద్రాన్ని పరిశీలించారు. రైతులకు ఎరువులు ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. యూరియా కేంద్ర ప్రభుత్వం సరైన విధంగా సరఫరా చేయకపోవడం వల్ల రాష్ట్రంలో ఎరువుల కొరత ఏర్పడిందని ఇప్పటిక్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్ర ప్రభుత్వాన్ని యూరియా సరఫరా చేయాలని విజ్ఞప్తి చేసినట్లు వెల్లడించారు. అనంతరం కేశనాయక్ తండాలో గ్రామపంచాయతీ భవనానికి, అంగన్వాడి భవనానికి శంకుస్థాపన, కుందనవానిపల్లిలో గ్రామపంచాయతీ భవనానికి శంకుస్థాపన చేసి, గండిపల్లి లో గ్రామపంచాయతీ భవనాన్నీ ప్రారంభించారు. మహిళా సంఘాలకు స్టీల్ బ్యాంక్ పంపిణీ చేశారు. రామవరంలో అంగన్వాడి భవనానికి, నందారంలో అంగన్వాడి భవనానికి, మల్ చెరువు తండాలో అంగన్వాడి భవనానికి, ఇప్పలపల్లిలో జడ్పీ రోడ్డుకు, గోవర్ధనగిరిలో అంగన్వాడి భవనానికి శంకుస్థాపన చేశారు. సిద్దిపేట జిల్లా కోహెడ మండలంలో బస్వాపూరలో అంగన్వాడి భవనానికి శంకుస్థాపన చేసి, ఆరెపల్లెలో గ్రామపంచాయతీ భవనాన్నీ ప్రారంభించారు. అనంతరం తీగలకుంటపల్లె లో తీగలకుంటపల్లి నుండి శ్రీరాములపల్లి వరకు 1.5 కోట్ల రూపాయలతో నిర్మించబోయే బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. మహమ్మదాపూర్ లో 20 లక్షల రూపాయల వ్యయంతో గ్రామపంచాయతీ భవనానికి, ఉమ్మాపూర్ లో 12 లక్షల రూపాయల వ్యయంతో అంగన్వాడి భవనానికి శంకుస్థాపన చేశారు. నాగారం నుండి మహమ్మాదాపూర్ వరకు నిర్మించబోయే రోడ్డుకు 2.77 కోట్ల రూపాయలతో శంకుస్థాపన చేశారు. మీర్జాపూర్ లో 2.0 కోట్ల రూపాయలతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్నీ ప్రారంభించి వైద్య పరీక్షలు చేసుకున్నారు. హాస్పిటల్ ను పరిశీలించారు. మాలపల్లిలో అంగన్వాడి భవనానికి శంకుస్థాపన చేశారు. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సీతారాంపూర్ లో సీతారాంపూర్ నుండి పర్లపేల్లి వరకు నిర్మించిన బీటీ రోడ్డును ప్రారంభించారు. సుందరగిరిలో ఎస్సీ కాలనీలో సిసి రోడ్లకు శంకుస్థాపన చేశారు.మొత్తం 13.24 కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు జరగగా హుస్నాబాద్ నియోజకవర్గంలో ఉన్న మూడు జిల్లాల పరిధిలో సిద్దిపేట జిల్లా హుస్నాబాద్, కోహెడ, అక్కన్నపేట మండలాల్లో రూ. 6.04 కోట్లు రూపాయలు, కరీంనగర్ జిల్లా చిగురుమామిడి, సైదాపూర్ మండలాల్లో రూ. 4.90 కోట్ల రూపాయలు, హనుమకొండ జిల్లా ఎల్క తుర్తి, భీమదేవరపల్లి మండలాల్లో రూ. 2.30 కోట్ల రూపాయలతో ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు జరిగాయి. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ప్రజాపాలన ప్రభుత్వంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 కి గ్యాస్, సన్న బియ్యం పంపిణీ, సన్న వడ్ల కి 500 బోనస్, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు పథకాలు ప్రభుత్వం అమలు చేసిందని ఇందిరమ్మ ఇళ్లు వేగంగా పూర్తి చేయాలని సూచించారు. గౌరవెల్లి ప్రాజెక్ట్ కాలువల భూసేకరణ జరుగుతుందని హుస్నాబాద్ నియోజకవర్గానికి సాగు నీరు అందించే బాధ్యత తనదని మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారు. హుస్నాబాద్ నియోజకవర్గం ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట, కరీంనగర్ జిల్లాల కలెక్టర్లు హైమావతి, పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ లు గరిమ అగర్వాల్, తానాజీ, ఇతర అధికారులు మార్కెట్ కమిటీ చైర్మన్ లు ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## కొండాపూర్ లో అంగన్వాడీ భవనానికి భూమి పూజ..

**తెలంగాణ కార్పొరేషన్ చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి.**



**కొండాపూర్ ప్రజా జ్యోతి** ప్రభుత్వం ప్రవేశపెట్టిన పనుల జాతర కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని కొండాపూర్ లో శుక్రవారం తెలంగాణ టిజిఐఐ కార్పొరేషన్ చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి అంగన్వాడి కేంద్ర భూమి పూజ ప్రారభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు ప్రభుత్వం నూతనంగా అంగన్వాడీ భవనాలను నిర్మాణం చేసేందుకు రూ. 12 లక్షలు మంజూరి చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సదాకుల కుమార్, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు,తహసీల్దార్ అశోక్, నాయకులు ప్రభుదాస్, సొసైటీ చైర్మన్ మాణిక్ రెడ్డి, ప్రవీణ్ గౌడ్, మాజీ ఎంపిటిసి నర్సింహా రెడ్డి, సొసైటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, యూత్ ప్రెసిడెంట్ అశోక్,డిప్యూటీ తహసీల్దార్ వినయ్, ఎంపిడివో సత్తయ్య, ఎంపీఓ శ్రీనివాస్,గౌడి చర్ల నర్సింలు, కిషన్, మల్లారెడ్డి, పార్టీ కార్యకర్తలు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రభుత్వంలో "పనుల జాతర ప్రారంభం"



**బెజ్జంకి ప్రజా జ్యోతి ఆగష్టు 22 :** రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో "పనుల జాతర" కార్యక్రమంలో భాగంగా మండలంలోని గాగిల్లాపూర్ గ్రామంలో గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామానికి చెందిన లబ్ధిదారురాలు పైడిపల్లి లక్ష్మిశంకర్, మూడు లక్షల రూపాయల నిధులతో నిర్మించిన పౌల్ట్రీ ఫారంను శుక్రవారం రోజున మండల ప్రత్యేక అధికారి జిల్లా పరిషత్ అదనపు సీఈఓ బి.భాగ్యలక్ష్మి, ఏఎంసీ చైర్మన్ పులి కృష్ణతో కలిసి ప్రారంభించారు. లబ్ధిదారుకు చెక్కును అందజేసిన అనంతరం గ్రామ పంచాయితీ సిబ్బందిని, ఉపాధి హామీ పథకంలో వంద రోజుల పని దినాలు పూర్తి చేసిన కూలీలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కడవేర్గు ప్రవీణ్, ఏపీవో రాజబాబు, ఏపిఎం పర్శరాములు, గ్రామ పంచాయితీ కార్యదర్శి పాము రాజేంద్రప్రసాద్, ఎర్రల రాజు, బండిపెల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## చేర్యాల రెవెన్యూ డివిజన్ కోసం ఈ నెల 25 రాజీవ్ రహదారి ముట్టడి



**చేర్యాల ఆగస్టు 22(ప్రజాజ్యోతి):** చేర్యాల పట్టణంలోని వాసవి గార్డెన్ లో చేర్యాల రెవెన్యూ డివిజన్ జేఏసీ సమావేశం నిర్వహించారు. చేర్యాలను రెవిన్యూ డివిజన్ గా ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని ఈనెల 25వ తేదీ సోమవారం జరిగే రాజీవ్ రహదారి ముట్టడిని జయప్రదం చేయాలని చేర్యాల రూరల్ చేర్యాల టౌన్ కొమురవెల్లి మద్దూరు దూల్మిట్ట మండలాల జేఏసీ నాయకులు, కార్యకర్తలను,ప్రజలను జేఏసీ చైర్మన్ నర్సయ్య పంతులు కోరారు. ఈ సందర్భంగా నర్సయ్య పంతులు మరియు జేఏసీ నాయకులు మాట్లాడుతూ చేర్యాలను రెవిన్యూ డివిజన్ గా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ అనేక ఉద్యమాలు చేసిన ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, ఈనెల 5వ తేదీ నుండి 18వ తేదీ వరకు బైక్ ర్యాలీలు జయప్రదంగా నిర్వహించి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడం జరిగిందని తెలిపారు. చేర్యాల అభివృద్ధి కావాలంటే ప్రభుత్వం చేర్యాలను రెవెన్యూ డివిజన్ గా ప్రకటించాలని డిమాండ్ చేశారు. చేర్యాల ప్రాంత ప్రజలు ప్రభుత్వ అవసరాల కోసం శాఖ కోదిక్కు, రాజకీయ అవసరాల కోసం మూడు జిల్లాలు తిరిగే పరిస్థితి ఏర్పడిందని చేర్యాల ప్రాంత ప్రజల ఇబ్బందులు పరిష్కారం కావాలంటే రెవిన్యూ డివిజన్ ప్రకటించడం ద్వారానే సాధ్యమవుతుందని వెంటనే ప్రభుత్వం చేర్యాల రెవిన్యూ డివిజన్ గా ప్రకటించి ప్రజల ఆకాంక్షను నెరవేర్చాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున డివిజన్ హెచ్చరించారు. రెవిన్యూ డివిజన్ జేఏసీలోని అన్ని భాగస్వామ్య పార్టీల నాయకులు, కార్యకర్తలు, ప్రజా సంఘాలు,వాణిజ్య వర్తక సంఘాలు, ప్రజాసంఘాలు,ఉద్యోగ కార్మిక యువజన సామాజిక సంఘాలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని 25వ తేదీన దుద్దెడ క్రాస్ రోడ్డు వద్ద జరిగే రాజీవ్ రహదారి ముట్టడిని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జేఏసీ నాయకులు అన్ని పార్టీల నాయకులు వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.